


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## ఈద్ ముబారక్



ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన
రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు
మనసును పవిత్రం చేసుకోవడానికి,
మంచి మార్గంలో నడవడానికి,
పరస్పర ప్రేమాభిమానాలను
పెంపొందించడానికి ఒక మంచి అవకాశం.

పేదలకు దానం చేయడం ద్వారా
సమాజంలో సమానత్వం పెరుగుతుంది.

ఈ రంజాన్ మీ జీవితంలో
ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం
నింపాలని ఆకాంక్షిస్తున్నాను.

మీరు చేసే ప్రతి ప్రార్థనకు
అల్లాహ్ ఆశీస్సులు లభించి
మీ కోరికలు అన్నీ నెరవేరాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

ముస్లిం
సోదర, సోదరీమణులకు

# రంజాన్

## శుభాకాంక్షలు




## నారా చంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రివర్యులు



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు





కనిపించిన నెలవంక..
**నేడే రంజాన్**

6



భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో రాష్ట్రంలో సంభవించిన పంటనష్టంపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంనుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అకాల వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో పంటల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లినట్టు అధికారులు సీఎంకు నివేదించారు.

2




# పంట నష్టంపై రెండురోజుల్లో నివేదిక

- ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష
- జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- పంటనష్టం రూ.63కోట్లుగా ప్రాథమిక నివేదిక



## ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచిమార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశం. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుంది. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ఈద్ ముబారక్" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



తిరుమల అభివృద్ధికి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. తితిదే ఛైర్మన్, ఈవో, అదనపు ఈవోతో శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ వినియోగం, పవన విద్యుదుత్పత్తి వివరాలు తెలుసుకున్నారు. తిరుమలలో పర్యావరణ రక్షణ, కాలుష్య నియంత్రణ చర్యలపై చర్చించారు. ఇందుకు తితిదే తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుపతికి చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీగా స్వాగతం పలికారు.



'బాబుతోనే జాబు'ను
## నిజం చేస్తున్నాం

- ఏటా ప్రభుత్వోద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు
- మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్
- బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి



- వివరాలు 7 లో..

## నిరుద్యోగులకు ఇదే అసలు ఉగాది

జాబ్ క్యాలెండర్‌పై మంత్రి అచ్చెన్నాయుడు



- వివరాలు 6 లో..

## యువత ఆశలకు జాబ్ క్యాలెండర్‌తో కొత్త రెక్కలు

- హామీ ఇచ్చాం.. అమలు చేశాం
- 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కృషి
- ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



7

# మంత్రి లోకేష్ మాట విలువను పెంచిన జాబ్ క్యాలెండర్!

**జాబ్ క్యాలెండర్ కోసం పాదయాత్రలో మాటిచ్చిన మంత్రి లోకేష్**

అన్న మాట ప్రకారం ఈ ఏడాది
**10,060 ప్రభుత్వ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల**

గత ఏడాది 15,941 టీచర్ పోస్టులు, 6,014 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ



# పంట నష్టంపై రెండురోజుల్లో నివేదిక

- ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష
- జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఇప్పటివరకు పంట నష్టాన్ని రూ.63 కోట్లుగా లెక్కించిన అధికారులు






అమరావతి (చైతన్యరథం): భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో రాష్ట్రంలో సంభవించిన పంట నష్టంపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై శుక్ర వారం క్యాంప్ కార్యాలయంనుంచి జిల్లాకలెక్టర్లు, ఉన్న తాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12జిల్లాల్లోని 42మండలా ల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న,1,534హెక్టార్లలో వరి, 310హెక్టార్లలో మినుము పంటలకు నష్టంవాటి ల్లిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటి విలువ రూ.40కోట్లుగా లెక్కగట్టారు. అలాగే 9 జిల్లాల్లోని 48మండలాల్లో 1,301 హెక్టార్లలో ఉద్యాన పంటలపైనా వర్షాలు ప్రభావం చూపాయన్నారు. అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినగా... నష్టం విలువ రూ.23కోట్లుగా అంచనావేశారు. ఇప్పటివరకు వేసిన అంచనాల ప్రకారం అన్ని పంటలకు కలిపి మొత్తం నష్టం రూ.63 కోట్లుగా అధికారులు లెక్క తేల్చారు. మరోవైపు ఎల్పీజీ సరఫరాపైనా సీఎం సమీక్షించారు. ఇరాన్ - ఇజ్రాయిల్, అమెరికా మధ్య మరి కొన్నాళ్లు యుద్ధం కొనసాగితే... ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొ నేలా రాష్ట్రంలో సమర్ధవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరా యం రానివ్వకుండా చూడాలన్నారు. గ్రామీణ - గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ డెలివరీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్‌కు లోటు రానివ్వకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

## గోదావరిలో విద్యార్థుల గల్లంతుపై సీఎం ఆరా

అమరావతి (చైతన్యరథం): పోలవరం జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం రేవువద్ద గోదావరిలో విద్యార్థుల గల్లంతుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు.ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్నానం చేసేందుకు ఏడుగురు విద్యార్థులు గోదావరిలోకి దిగారని,వారిలో ఐదుగురు గల్లంతయ్యారని అధి కారులు వివరించారు.గల్లంతైన వారిలో అభిరామ్, శ్రీకర్, నవదీప్ అనే విద్యార్థులు ముగ్గురు మృతి చెందారని, మిగిలి ఇద్దరు విద్యార్థులైన సతీష్ కుమార్, తేజ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీపక్, హర్ష ప్రాణాలతో బయటపడ్డారని వివరిం చారు. విద్యార్థులంతా అమరావతిలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీకి చెందిన వారని తెలిపారు. ఆచూకీ లభ్యంకాని ఇద్దరు విద్యార్థుల కోసం గాలింపు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు.మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు తనప్రగాఢ సాను భూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# పూజగదిలో బొమ్మపై దుర్మార్గ ప్రచారం

## మంత్రి లోకేష్ దిమ్మతిరిగే కౌంటర్

అమరావతి (చైతన్యరథం): ఉగాది పర్వదినం.. కుటుంబమంతా కలిసి సంతోషంగా పండుగ జరుపు కుంటున్న వేళ.. నారా లోకేష్ తన పూజగదిలో తీసిన ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే, ఎప్పుడూ ప్రతి పక్షాలపై బురదజల్లడమే అజెండాగా పెట్టుకున్న వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఇందులోనూ రాద్ధాంతం వెతికింది. ఫోటోలో వెనుక ఉన్న ఒక బొమ్మను జూమ్‌చేసి, దాని చుట్టూ అడ్డగోలు కట్టు కథలల్లింది. ఏకంగా లోకేష్ ఇంట్లో క్షుద్రపూజలు చేస్తు న్నారంటూ తన పైశాచికత్వాన్ని, దిగజారుడు రాజ కీయాలను మరోసారి బయటపెట్టుకుంది. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కనిపించినట్లు.. కుట్రలు, కుతంత్రాలు చేసే వారికి పవిత్రమైన పూజా గదిలోనూ అపవిత్రతే కనిపించింది. ఆ బొమ్మ ఏదో వింతగా ఉందంటూ, దేవుడి గదిలో అలాంటి బొమ్మలు ఎందుకు ఉంటాయంటూ వైసీపీ ఫేక్ బ్యాచ్ సోషల్ మీడియాలో పెద్దఎత్తున దుష్ప్రచారానికి తెరతీసింది. రాజకీయంగా నేరుగా ఎదుర్కోలేక, పండుగ పూట ఒక పవిత్రమైన పూజా కార్యక్రమాన్ని సైతం వివాదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన వైసీపీ బ్యాచ్ పైత్యం అంతా ఇంతా కాదు.

అయితే, ఈ వికృత ప్రచారంపై నారా లోకేష్ తనదైన శైలిలో స్పందిస్తూ వైసీపీ మూకల చెంప చెళ్లుమనిపించారు. ఎక్స్ వేదికగా ఆ బొమ్మ వెనుక ఉన్న అసలు నిజాన్ని, ఓ తండ్రి ప్రేమను, పసివాడి భక్తిని ప్రపంచానికి తెలియజేశారు. పూజా గదిలో ఉన్న ఆ బొమ్మ గురించి ఆరా తీస్తున్న వారందరికీ.. "అది శివుడి బొమ్మ. దాని పక్కనేవున్న చిన్న శివలింగం నా కొడుకు దేవాన్ష్ నాలుగేళ్ల వయసులో తన చేతులతో స్వయంగా చేసినవి. వాడు భవిష్యత్తులో గొప్ప శివభక్తుడు అవుతాడు. వాడికి సంబంధించిన ఓ తీపి జ్ఞాపకంగా ఆ బొమ్మను పూజా గదిలో పెట్టుకున్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఈమేరకు ఆ బొమ్మకు సంబంధించిన క్లోజప్ ఫోటోలను కూడా ఆయన జతచేశారు.

"కొందరికి విశ్వాసం అంటే ఏంటో తెలుస్తుంది.



ఇంకొందరికి అస్సలు అర్థం కాదు. కానీ ఇలాంటి స్వచ్ఛమైన భక్తికి ఎలాంటి వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు. హరహర మహాదేవ్" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ, పండుగలు, పవిత్రమైన పూజలు, ఇంట్లోని పసిపిల్లల జ్ఞాపకాలను కూడా వక్రీకరించి పైశాచిక ఆనందం పొందాలనుకోవడం కేవలం వైసీపీకే చెల్లింది. దేవాన్ష్ చేతుల్లో ప్రాణం పోసుకున్న ఆ చిన్ని శివయ్య సాక్షిగా.. వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న కుసంస్కారపు ప్రచారం మరోసారి అడ్డంగా బుక్కయ్యి, వారి పరువు వారే తీసుకునేలా చేసింది.

# మైనార్టీల సంక్షేమానికి కొత్త దిశ

- ప్రతి వర్గానికీ కూటమి ప్రభుత్వం అండ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- ఆహ్లాదకర వాతావరణంలో గాజువాక ఇఫ్తార్ విందు

విశాఖపట్నం (చైతన్య రథం): గాజువాక క్లబ్ (జగ్గు జంక్షన్ సమీపంలో) వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా, కోలాహలంగా సాగింది. సుమారు వెయ్యి మంది ముస్లింలు కార్యక్రమంలో పాల్గొని పవిత్ర వేడుకను జరుపుకున్నారు. ఇఫ్తార్‌కు ముందు ముస్లిం సోదరులు ఉపవా సదీక్షలో భాగంగా ప్రార్థనలు నిర్వ హించి,ఖురాన్ చదివారు. సూర్యాస్తమయం అనంతరం సంప్రదాయపద్ధతిలో ఖర్జూరం, నీటితో ఉపవాస విరమణచేసి, ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంత రం పరస్పరం శుభాకాంక్షలు పంచుకుంటూ స్నేహభా వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా పల్లా శ్రీనివాస రావు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ఎప్పటినుంచో పనిచేస్తోందని స్పష్టంచేశారు. 1983 నుంచి ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేనంతగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పలుపథకాలు అమలుచేసినఘనత టీడీపీ ప్రభుత్వానిదని పల్లా పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ఏర్పాటు, ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ యూనివర్సిటీ, హజ్ హౌస్‌ల నిర్మాణం, హజ్ యాత్రకు రాయితీలు కల్పించడంవంటి అనేక కార్య క్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మైనార్టీ నాయకులను చట్టసభలకు పంపించి వారి గొంతును వినిపించేలా చేసిన పార్టీ టీడీపీదేనని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి ఖర్చు చేస్తోందని పల్లా తెలిపారు. కేవలం 19నెలల్లోనే ఇమామ్, మౌజమ్‌లకు రూ.180కోట్లు అందజేసింద న్నారు. మసీదులు, స్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయించామని, నేషనల్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.300కోట్ల రుణాలు అందిస్తు న్నామని చెప్పారు. నెల్లూరులో రొట్టెల పండుగకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. నూర్ బాషా, దూదేకులవర్గాలకోసం రూ.100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, 27వేల మంది మైనార్టీ ఆటోడ్రైవర్లకు రూ.41.37 కోట్లుఅందజేశామని పేర్కొన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అబుల్ కలాం ఆజాద్ అవార్డుల మొత్తాన్ని పెంచినట్లు తెలిపారు.



### భారీ బడ్జెట్ కేటాయింపులు... ప్రతిరంగంలో ప్రాధాన్యం

2025-26లో రూ.5,434 కోట్లు, 2026-27లో రూ.6,090 కోట్లు మైనార్టీ సంక్షేమానికి కేటాయించామని పల్లా తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్, స్వయం ఉపాధి, హజ్ యాత్ర, ఉర్దూ అకాడమీ, విద్యా అభివృద్ధి, కోచింగ్ కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు కేటాయించామని వివరించారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం అందిస్తూ విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 'తల్లికి వందనం' ద్వారా లక్షలాది మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. ఇమామ్‌లను ఖాజీలుగా నియమించే ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మైనార్టీల ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పల్లా స్పష్టం చేశారు. ప్రతి ముస్లిం కుటుంబం అభివృద్ధి చెందేలా, స్వావలంబన సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.







# తిరుపతి చేరుకున్న ముఖ్యమంత్రి కుటుంబం

## చంద్రబాబు, లోకేష్‌లకు ఘన స్వాగతం

తిరుపతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కుటుంబం తిరుపతి చేరుకుంది. రెండు రోజుల పర్యటన, నేడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా వేంకటేశ్వరుడి ఆశీస్సులు తీసుకునే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు కుటుంబం తిరుపతికి చేరుకుంది. తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. వ్యక్తిగత పాలనా బాధ్యతలు ముగించుకుని ఇంచుమించు అదే సమయంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్, ఇతర కుటుంబ సభ్యులు తిరుపతికి చేరుకున్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈఓ ఎం రవిచంద్ర, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ డి ప్రసాదరావు తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సీఎం చంద్రబాబు, లోకేష్‌లకు స్వాగతం పలికారు. రాత్రికి తిరుమల లోనే బస చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. మనుమడు నారా దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని నేడు కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుంటారు. ఉదయం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కాంప్లెక్సులో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయనున్నారు. ఒక్కరోజు అన్న ప్రసాద వితరణకు అయ్యే మొత్తం రూ.44 లక్షలను ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం విరాళంగా ఇవ్వనుంది. ఇప్పటికి 12సార్లు తిరుమలలోని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు విరాళాన్ని సీఎం చంద్రబాబు అందించడం విశేషం. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్సులో సీఎం చంద్రబాబు కుటుంబం స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించను న్నారు. అనంతరం భక్తులతో ముఖ్య మంత్రి చంద్రబాబు ముచ్చటిస్తారు. అనంతరం అధికారిక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 గంటలకు తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శిస్తారు. అనంతరం స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విశ్లేషణ ల్యాబొరేటరీని చంద్రబాబు ప్రారంభిస్తారు.























# ముస్లిం సోదరుల ఆత్మబంధు

# చంద్రన్న

- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
- ఇమామ్, మౌజమ్‌లకు 20 నెలల్లో రూ.180 కోట్లు
- హజ్ యాత్రికులకు దేశంలోనే తొలిసారిగా లక్ష సాయం
- 2026-27 బడ్జెట్‌లో రూ.6,090 కోట్లు కేటాయింపు



**దేశ చరిత్రలో చంద్రబాబునాయుడు పాలన ముస్లిం మైనార్టీలకు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. రంజాన్ పర్వదినం సందర్భంగా యావత్ ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్.**

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 20 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో ముస్లిం సోదరుల బిడ్డలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందుతోంది. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, రూ.4వేల పెన్షన్, దీపం 2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు కూడా అందుతున్నాయి. మైనార్టీ యువతీ, యువకులు మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఇలా అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ముస్లింలను భాగస్వామ్యం చేస్తూ వారి ఆర్థిక తోడ్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

## టీడీపీ ఆవిర్భావం నుంచే మైనార్టీలకు పెద్దపీట

అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచే రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు నవశకం ప్రారంభమైంది. గతంలో ఎన్నడూ చేయని ఎన్నో వినూత్న పథకాలను మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం టీడీపీ అమలు చేసి చూపించింది. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, ఉర్దూ భాషా అభివృద్ధికి కృషి చేయడం, ఉర్దూ వర్సిటీ స్థాపన, హజ్ హౌస్‌ల నిర్మాణం, హజ్ యాత్రకు రాయితీలు అందించడం వంటి అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలు, పథకాలకు రూపకల్పన చేసింది తెలుగుదేశమే. మైనార్టీ నాయకులను చట్టసభలకు పంపి వారి స్వరాన్ని చట్టసభల్లో వినిపించే అవకాశం కల్పించింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం తు.చ తప్పకుండా అమలు చేస్తోంది. మైనార్టీల సంక్షేమానికి రూ.వేల కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే ఇమామ్, మౌజమ్‌ల కోసం రూ.180 కోట్లు అందజేసింది. మసీదులు, స్మశానాలకు భారీ నిధులు కేటాయించి, నేషనల్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద రూ.300 కోట్లు రుణాలు అందించింది. నెల్లూరులో రొట్టెల పండుగకు నిధులు కేటాయించడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని కూడా గౌరవించింది. నూర్ బాషా, దూదేకుల కులస్తుల కోసం రూ.100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేసింది. అలాగే 27 వేల మంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున రూ.41.37 కోట్లు జమ చేసి, వారి జీవనోపాధిని మెరుగుపరచింది. గత వైసీపీ హయాంలో కేవలం రూ.10 వేలు చొప్పున రూ.24.39 కోట్లు మాత్రమే మైనార్టీ ఆటో డ్రైవర్లకు అందించారు. ఉర్దూ భాషా అభివృద్ధికి కృషి చేసిన 139 మందికి అబుల్ కలాం అజాద్ అవార్డులు ఇచ్చి, కూటమి ప్రభుత్వం ఆ అవార్డు మొత్తాన్ని రూ.1.50 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు పెంచి గౌరవాన్ని రెట్టింపు చేసింది.

## మైనార్టీలకు వెన్నుదన్నుగా చంద్రన్న

మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025-26 బడ్జెట్‌లో రూ.5,434 కోట్లు కేటాయించారు. మైనార్టీ సబ్ ప్లాన్‌కు రూ.2,512 కోట్లు, పీఎం జన్‌వికాస్ పథకం ద్వారా రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కోసం రూ.173.57 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది. హజ్ యాత్రకు రూ.14 కోట్లు కేటాయించిన చంద్రబాబు ప్రభుత్వం... తొలి విడతగా 72 మందికి రూ.లక్ష చొప్పున హజ్ యాత్రికులకు సాయం అందించింది. తల్లికి వందనం ద్వారా 4.81 లక్షల మంది మైనార్టీ విద్యార్థులకు రూ.718.95 కోట్లు జమ చేసి, విద్యా రంగంలో వారి భవిష్యత్తును ప్రకాశవంతం చేసింది. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ 2026 మార్చి నాటికి ప్రభుత్వ ఖాజీలుగా నియమించే ప్రక్రియ ప్రారంభమైంది. విజయవాడలో కొత్త హజ్ హౌస్ నిర్మాణానికి చర్యలు చేపట్టి, హజ్ యాత్రకు విజయవాడ నుంచే ఎంబార్కేషన్ పాయింట్ తీసుకొచ్చి, మైనార్టీలకు సౌకర్యాలు కల్పించింది. ఇలా అన్ని రంగాల్లో విద్య, ఆర్థికం, సాంస్కృతికం, మతపరం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తోడుగా ఉంటూ, వారి సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవిరామంగా కృషి చేస్తోంది.

## మైనార్టీలను దగా చేసిన జగన్

గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలను జగన్ రెడ్డి దగా చేశాడు. 2019లో ముందు "నా మైనారిటీ, నా ముస్లింలు" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్, మైనార్టీలకు చెందిన నిధులను దారిమళ్లించాడు. కొత్త షాదీఖానాల నిర్మాణం, పాత మసీదుల మరమ్మతులు, ఈద్గాలు, మైనార్టీ కాలనీల అభివృద్ధిని గాలికొదిలేశాడు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన 11 మైనార్టీ సంక్షేమ పథకాలను రద్దు చేశాడు. 2014-19 మధ్య టీడీపీ చేపట్టిన పనులను పక్కన పెట్టి, కడపలో హజ్ భవనాన్ని నిర్లక్ష్యం చేశాడు. షాదీఖానాలు, మసీదులను పట్టించుకోలేదు. 2019-24 మధ్య కేవలం రూ.53 కోట్లు మాత్రమే ఇమామ్ మౌజమ్‌లకు అందించాడు. వక్ఫ్ భూములకు సంబంధించి 32వేల ఎకరాలు కబ్జాకు గురైనా స్పందించలేదు. దుల్హన్ పథకం హామీ అమలు చేయకపోగా, హజ్ యాత్రకు ఆర్థిక సాయంగా ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. ఉర్దూ భాషా అభివృద్ధిని పట్టించుకోలేదు. రంజాన్ తోఫా, దుకావ్ మకాన్, విదేశీ విద్య, దుల్హన్ వంటి 10 పథకాలను రద్దు చేశాడు. మసీదుల మరమ్మతులు, రంజాన్ నిధులు ఇవ్వలేదు. ఐదేళ్లలో 50మందికి పైగా ముస్లింలపై దాడులు జరిగాయి, 10 మందిని వైసీపీ సానుభూతిపరులు దారుణంగా హత్యలు చేశారు. కానీ ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. ఒక్క కుటుంబాన్ని కూడా జగన్ వెళ్లి పరామర్శించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వలేదు. జగన్ పాలనలో ముస్లింలకు ఆత్మరక్షణ లేకుండా పోయింది.



### బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ముస్లిం మైనార్టీలకు ఇవ్వనంత విధంగా... 2026-27 బడ్జెట్‌లో రూ.6,090 కోట్లు మైనార్టీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కేటాయించింది.
గత ఏడాదికి అదనంగా మరో రూ.656కోట్లు కేటాయించింది.
మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.3,133 కోట్లు
మైనారిటీ సంక్షేమానికి రూ.2,957 కోట్లు
స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా పథకాలు - రూ.183.98 కోట్లు
ఇమామ్‌లు, మౌజమ్‌ల గౌరవ వేతనాలు - రూ.90 కోట్లు
విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ.లక్ష సాయం
హజ్ కమిటీ నిర్వహణ ఖర్చులు- రూ.6.97 కోట్లు
ఉర్దూ అకాడమీకి - రూ.7.83 కోట్లు
ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి - రూ.2.85 కోట్లు
క్రిస్టియన్ మైనారిటీలకు స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా పథకాలు - రూ.21.20 కోట్లు
మైనారిటీ విద్యా అభివృద్ధి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల భవన నిర్మాణం - రూ.20 కోట్లు
వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ (సీఈడీఎం ద్వారా) - రూ.3.97 కోట్లు
సుమారు రూ.336.80 కోట్లు హజ్ యాత్రికులకు వ్యక్తిగత ఆర్థిక సహాయం అందజేత.
పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లకు ప్రభుత్వం నిర్ణయించింది.
ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులు విడుదల చేసింది.

**ప్రవీణ్ బోయ**
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్





# రోజా.. నోరు అదుపులో పెట్టుకో!

- అధికారం కోల్పోయినా.. మదం తగ్గలేదు
- 2024లో నగరి ప్రజలు చెప్పుతో బుద్ధిచెప్పారు
- ఇంట్లో ఖాళీగా కూర్చోలేకే.. ఆ గాలి మాటలు
- భువనమ్మపై మాట జారితే పరిణామాలు తీవ్రం
- విజయమ్మ లేఖను డైవర్ట్ చేసేందుకు కారుకూతలు
- రోజా వ్యాఖ్యలపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): అధికారం పోయినా ఇంకా అదే మదంతో వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని... అందుకు నిదర్శనమే రోజా వ్యాఖ్యలని మంత్రి ఎస్ సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఓటమి తరువాత రోజా బుద్ధి మారిందని అనుకున్నాం. కానీ ఇంకా నీచంగా మాట్లాడటమే అజెండాగా పెట్టుకుంది. రోజాకు భువనమ్మ గురించి, నారా కుటుంబం గురించి మాట్లాడే అర్హత ఉందా? హిందూవులమని నటించేందుకు మీలా మాకు సినిమా సెట్టింగులు వేసుకునే అవసరం లేదు. సీఎం చంద్రబాబు ఆయన జీవితకాలంలో ఎన్నో దేవాలయాలకు కుటుంబసమేతంగా వెళ్లారు. అలాగే కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి దర్శనానికి భువనమ్మతో కలిసి కుటుంబ సమేతంగా ఎన్నిసార్లు వెళ్లారు. ఎన్నోసార్లు ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ఇవన్నీ రోజాకు కనిపించవు. తాడేపల్లి ప్యాలెస్‌నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదవడమే రోజా పని. జగన్ తనకు, తన బిడ్డ వైఎస్ షర్మిళకు అన్యాయం చేశాడని విజయమ్మ బహిరంగంగా లేఖ విడుదల చేశారు. ఆ లేఖను డైవర్ట్ చేసేందుకే రోజాను రంగంలోకి దింపారు. ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఏ దేవాలయానికైనా కుటుంబసమేతంగా, సతీసమేతంగా వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించాడా? రికార్డుల్లో ఉంటే చూపించమని రోజాకు సవాల్ విసురుతున్నా? ఐదేళ్ల పాలనలో హిందూ ఆలయాలను, విగ్రహాలను ధ్వంసం చేశారు. రథాలను తగలబెట్టారు. హిందూ సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చేసి... ఇప్పుడు నీతులు చెబుతుంటే నవ్వొస్తోంది" అంటూ మంత్రి సవిత విరుచుకుపడ్డారు.



"మార్చి 21న ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుంటున్నారు. మీకూ హిందూ ఆచారాలపై విశ్వాసముంటే, వెంకటేశ్వర స్వామిపైన నమ్మకముంటే జగన్‌రెడ్డి డిక్లరేషన్ ఇచ్చి వైఎస్ భారతితో కలిసి సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకోవాలి. అది మీ జగన్‌రెడ్డి చేయగలడా? చేయలేడు. కేవలం ఇంట్లో సెట్టింగులు వేసుకొని హిందూవులమని నమ్మించే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నట్టు? అర్చకులు చెప్పినా కూడా ప్రదక్షణలు చేయరు. స్వామివారి శాలువా కప్పుతుంటే దూరంగా ఉంటారు. మీరు మాకు ఆచారాల గురించి, సాంప్రదాయాల గురించి చెబుతుంటే విడ్డూరంగా ఉంది" అంటూ మంత్రి సవిత తూర్పారబట్టారు.

"జగన్‌రెడ్డికి ముందు విజయమ్మకు, వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలకు న్యాయం చేయమని వైసీపీ నేతలు చెప్పాలి. లేదంటే సొంత చెల్లెమ్మలకు న్యాయం చేయలేని అసమర్థుడిగా జగన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ రాజకీయాలకు దూరంగా ఉంటూ నీజాయితీగా వ్యాపారం చేస్తున్న భువనమ్మపై పనిగట్టుకొని వైసీపీ విషప్రచారం చేస్తోంది. మీ నీచ రాజకీయాల కోసం భువనమ్మపై బురద జల్లుతారా? జగన్ తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం ఎంతకైనా దిగజారుతాడని అందరికీ తెలుసు. రోజా నోరు అదుపులో పెట్టుకొని హుందాగా రాజకీయాలు చేయాలని హెచ్చరిస్తున్నా"మని మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆత్మశుద్ధికి మార్గం.. సోదరభావానికి ప్రతీక రంజాన్

**ముస్లింలకు మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి పొందుతూ, సహనం, క్రమశిక్షణ, దాతృత్వం వంటి విలువలను ఆచరిస్తూ రంజాన్ పండుగను జరుపుకోవడం సమాజానికి ఆదర్శప్రాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ వారి జీవితాల్లో సంతోషం, భద్రత తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రంజాన్ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సుభిక్షం తీసుకురావాలన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రేమ, దాతృత్వానికి ప్రతీక రంజాన్

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి (చైతన్యరథం): రంజాన్ పండుగ కేవలం ఉపవాస దీక్షల ముగింపు మాత్రమే కాదు... అది ప్రేమ, దయ, సహనం, దాతృత్వానికి నిలువెత్తు ప్రతీక అని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి మధ్య సౌభ్రాతృత్వం, శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదర, సోదరీమణులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ముస్లిం కుటుంబం అల్లా ఆశీస్సులతో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్, సమాజంలో సోదరభావాన్ని మరింత పెంపొందించాలన్నారు. రంజాన్ వేడుకలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంపై మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీ




- విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసిన మంత్రి
- చదువుతోనే ఉజ్వల భవిష్యత్ అంటూ పిల్లలకు హితబోధ

రామచంద్రపురం (చైతన్య రథం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామచంద్రపురం పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్ హైస్కూల్‌ను సందర్శించిన మంత్రి, అక్కడ అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసి, ఆహార నాణ్యతను తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా? సరిపడినంతగా పెడుతున్నారా?" అంటూ విద్యార్థులతో చర్చిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా చదువుల పరిస్థితి, పరీక్షల సన్నాహకంపై కూడా ఆరా తీశారు. మంత్రి సుభాష్ ఆకస్మికంగా పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కొంతసేపు ఆశ్చర్యానికి గురయ్యారు. మంత్రి హైస్కూల్ సందర్శన, విద్యార్థులతో ముచ్చటించిన తీరుతో విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని మంత్రి సుభాష్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**బనగానపల్లెలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



బనగానపల్లె (చైతన్యరథం): బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మిట్టపల్లె, కాపులపల్లెల్లో పర్యటించిన ఆయన ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ రెండు గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చెరో రూ.26లక్షల వ్యయంతో నిర్మించిన 40 కిలో లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా యుద్ధప్రాతిపదికన ఈ ట్యాంకులను నిర్మించాం. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. మిట్టపల్లె ఎంపీపీ పాఠశాలలో రూ.13.5 లక్షలతో మరమ్మతు పనులను, నూతనంగా నిర్మించిన తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యనభ్యసించాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. ఉగాది కానుకగా రాష్ట్రంలోని యువత కోసం 10 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దామని, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ధీమా వ్యక్తం చేశారు.

## గ్యాస్ కొరత సమస్యను పరిష్కరించండి

**- మంత్రి నాదెండ్ల మనోహర్‌కు హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధుల విన్నపం**




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో నెలకొన్న వాణిజ్య గ్యాస్ కొరత సమస్యపై హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా హోటల్ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, నిరంతర సరఫరా కొనసాగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రతినిధుల విన్నపంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. గ్యాస్ కొరత సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి, సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# నిరుద్యోగులకు ఇదే అసలు ఉగాది

*- జాబ్ క్యాలెండర్‌పై మంత్రి అచ్చెన్నాయుడు*



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర యువతకు ఉగాది పండుగ గొప్ప కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన 10,060 పోస్టులతో కూడిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ యువతకు కొత్త ఆశలను నింపిందన్నారు. ఇది నిరుద్యోగులకు నిజమైన ఉగాది పండుగగా మారిందన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీనీ మంత్రి లోకేష్ కచ్చితంగా అమలు చేస్తుండటం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒకవైపు పరిశ్రమలను రాష్ట్రానికి ఆకర్షిస్తూ, మరోవైపు యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లలో సుమారు 30 వేల ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ పేరిట యువతను మోసం చేశారని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం పరిశ్రమలను రాష్ట్రంనుంచి వెళ్లగొట్టడంవల్ల యువత భవిష్యత్ దెబ్బతిన్నదన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో విద్య, పోలీస్ తదితర కీలక శాఖలకు ప్రాధాన్యమివ్వడం జరిగిందని, మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2, హోం, విద్యాశాఖల్లో షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్దేశిత సమయంలోనే నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటినుంచే ప్రిపరేషన్ ప్రారంభించాలని, తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను నెరవేర్చడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు.

## రానున్న 24 గంటల్లో పల్లు జిల్లాల్లో వానలు



విశాఖపట్నం (చైతన్య రథం): పశ్చిమ బంగాళాఖాతం సమీప ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీనితో పాటుగా కర్ణాటక, తమిళనాడు మీదుగా ద్రోణి విస్తరించి ఉందన్నారు. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆదివారం విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రానున్న 24 గంటల్లో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని కొన్ని జిల్లాల్లో జల్లులు పడే అవకాశం ఉందని, 30నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి గాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని, గంగా పరీవాహక ప్రాంతంలోని బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోనూ ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు విశాఖ వాతావరణ శాఖ వెల్లడించింది. రైతులు వ్యవసాయ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పొలంలో ఉండొద్దని, ప్రజలు చెట్ల కింద నిలబడొద్దని వాతావరణ శాఖ అధికార్లు హెచ్చరించారు.

## వాత్సల్యమూర్తి భువనమ్మ

***ఆమె ఆదరణతో జన్మ ధన్యమైంది - నిర్మాత అట్లూరి నారాయణ రావు***





హైదరాబాద్ (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల గెలుపు కోసం తాను మొక్కిన మొక్కు భువనమ్మ పిలుపుతో పరిపూర్ణమైందని సినీ నిర్మాత అట్లూరి నారాయణ రావు అన్నారు. నారా భువనేశ్వరి ఆహ్వానం మేరకు కుటుంబ సమేతంగా ఆమెను కలిసిన నారాయణ రావు.. ఆమె చూపిన వాత్యల్యానికి ధన్యుడినయ్యాయని అన్నారు. వివరాల్లోకి వెళ్తే.. గడచిన ఎన్నికలల్లో మంగళగిరి నియోజకవర్గంనుంచి బరిలోకి దిగిన నారా లోకేష్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుకుంటూ.. తన కోరిక ఫలిస్తే మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో స్వామివారికి శాశ్వత రథం సమర్పిస్తానని నారాయణ రావు మొక్కుకున్నారు. తన ఆకాంక్ష నెరవేరడమే కాదు, రాష్ట్రంలోనే గొప్ప మెజారిటీతో లోకేష్ ఘనవిజయం సాధించడం జరిగిందని వివరించారు. మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామికి మొక్కు చెల్లించుకోవడంలో భాగంగా.. గత జనవరి 24న స్వామికి కోటి రూపాయలతో విలువైన శాశ్వత రథాన్ని తయారు చేయించినట్టు చెప్పారు. మొక్కు చెల్లించుకునే పుణ్య కార్యానికి నారా భువనేశ్వరి, నారా రోహిత్‌లను ఆహ్వానించామని గుర్తు చేసుకున్నారు. అయితే, ప్రజాసేవ, ట్రస్ట్ కార్యకలాపాల్లో బిజీవు ఉండే భువన్న సమయాభావంతో పుణ్య కార్యానికి రాలేకపోయారని, దాంతో నారా రోహిత్ చేతుల మీదుగా స్వామివారికి రథం సమర్పించానని అట్లూరి వివరించారు. మొక్కు చెల్లించుకున్న మరపురాని క్షణాలను గుర్తు చేసుకుంటూ.. ఆరోజు ఆ కార్యక్రమానికి రాలేకపోయిన భువనమ్మ.. గుర్తుపెట్టుకుని ఎంతో వాత్సల్యంతో తన కుటుంబాన్ని ఇప్పుడు ఇంటికి ఆహ్వానించారని నిర్మాత అట్లూరి వివరించారు. తన కుటుంబంతో విలువైన సమయాన్ని ఆతిథ్యంతో వెచ్చించడమే కాదు, తన కుటుంబంపట్ల ఆమె చూపిన ఆప్యాయత, గడిపిన సంతోష క్షణాలు తమ జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ సాధించిన విజయాన్ని గుర్తు చేసుకుంటూ.. ఆ సందర్భంలో భువనమ్మ చూపిన కృతజ్ఞతాభావంతో తన కుటుంబం జన్మ ధన్మమైందని అట్లూరి వివరించారు. 'వాత్సల్యమూర్తి భువనమ్మ ఆదరణ జీవితంలో మర్చిపోలేనిది. ఆమె చూపిన ప్రేమ, ఆత్మీయత, గౌరవానికి నేను, నా కుటుంబం ఎప్పటకీ రుణపడే ఉంటాం' అంటూ నిర్మాత అట్లూరి భావోద్వేగతంతో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కనిపించిన నెలవంక..

# నేడే రంజాన్



అమరావతి (చైతన్య రథం): రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముగిశాయి. ఇవాళ భారత్‌లో నెలవంక కనిపిం చింది. దీంతో దేశవ్యాప్తంగా ముస్లింలు శనివారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండగ జరుపుకోనున్నారు. ఈ నేపథ్యం లోనే ఈ నెల 21న సాధారణ సెలవు ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం గురువారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తొలుత జారీ చేసిన సాధారణ సెలవుల జాబితా ప్రకారం 20న రంజాన్ సెలవుగా నిర్ణయించారు. నెలవంక దర్శనం ఆధారంగా రంజాన్ పండగ శనివారం వస్తుందని రాష్ట్ర వక్స్ బోర్డు సీఈఓ నుంచి ప్రభుత్వానికి లేఖ అందింది. దీంతో 21న సాధారణ సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం నిర్వహించాల్సిన పదో తరగతి ఆంగ్ల భాష పరీక్షను ఏప్రిల్ 2కి వాయిదా వేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ పరీక్షల విభాగం మొదట ప్రకటించిన షెడ్యూలు ప్రకారం శుక్రవారం పరీక్ష జరగాల్సి ఉంది. అయితే మొదట 20న రంజాన్ సెలవుగా నిర్ణయించడంతో ఆంగ్ల పరీక్షను 21న నిర్వహించాలని నిర్ణయించారు. తాజాగా రంజాన్ సెలవు శనివారానికి మారడంతో.. ఆంగ్ల పరీక్షను అన్ని పరీక్షలు ముగిశాక ఏప్రిల్ 2న నిర్వహించనున్నారు.

## ముస్లిం సోదరులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): క్రమశిక్షణకు, దాతృత్వానికి, దైవచింతనకు రంజాన్ మాసం నిలువెత్తు రూపమని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సహనం, త్యాగం, కరుణ, పరోపకారంలకు రంజాన్ ప్రతీక అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఆయన ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలపై అల్లా దీవెనలు ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. రంజాన్ పండుగ ప్రతి ముస్లిం కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

## మానవత్వానికి మార్గదర్శకం

### ముస్లింలకు మంత్రి కొల్లు రవీంద్ర రంజాన్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): 'రంజాన్ పండుగ క్రమశిక్షణకు, ఆత్మశుద్ధికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం... నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలతో ముస్లింలు అత్యంత నిష్ఠగా ఈ పవిత్ర మాసాన్ని గడిపారు. రంజాన్ సందేశం కేవలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తుంది' అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

'రంజాన్ మాసంలో పాటించే ఉపవాసాలు కేవలం ఆహార నియమాలకే పరిమితం కావు. అవి మన ఆలోచనలు, ప్రవర్తనను కూడా శుద్ధి చేస్తాయి. సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం, క్షమాగుణం వంటి గొప్ప విలువలను ఈ పండుగ పెంపొందిస్తుంది. పేదలకు సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం రంజాన్ ముఖ్యోద్దేశం. ఈ దాతృత్వ భావన అందరిలోనూ ఉండాలి' అని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఈద్ పండుగ ప్రతి ఇంట్లోనూ ఆనందం, ఐశ్వర్యం నింపాలని మంత్రి రవీంద్ర మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

చైతన్యరథం

# యువత ఆశలకు జాబ్ క్యాలెండర్‌తో కొత్త రెక్కలు



- **హామీ ఇచ్చాం.. అమలు చేసి చూపించాం**
- **20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కృషి**
- **వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి**
- **అభివృద్ధికి కేరాఫ్‌గా మచిలీపట్నం తీర్చిదిద్దుతా**
- **ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

మచిలీపట్నం (చైతన్య రథం): ఉగాది పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్.. యువత ఆశలకు కొత్త రెక్కలుగా గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అభివర్ణించారు. టీడీపీ మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. యువతకు ఇచ్చిన హామీమేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ పేరిట యువతను మోసం చేసి.. ఆత్మహత్యలకు కారణమయ్యారని ఎద్దేవా చేశారు. "ఎన్సీఈఆర్టీ నివేదిక ప్రకారం గత ఐదేళ్లలో 4,000 మందికి పైగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి పెట్టాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రెండేళ్లలోనే 6,28,347 ఉద్యోగాలు కల్పించాం. ఉగాది సందర్భంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో గ్రూప్-1, గ్రూప్-2 కలిపి 600 పోస్టులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 1,000 పోస్టులు, ఎక్సైజ్ కానిస్టేబుల్‌లకు 400 పోస్టులను పేర్కొన్నాం. ఎంఎస్ఎంఈ రంగం ద్వారా 2,48,096 ఉద్యోగాలు కల్పించాం" అని వివరించారు.

"వైసీపీ హయాంలో వందలాది పరిశ్రమల్ని రాష్ట్రం నుంచి తరిమేశారు. ఏపీలో పెట్టుబడి అంటేనే భయపడే పరిస్థితి కల్పించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ఇన్నోవేటివ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో సుమారు 25.03 శాతం ఏపీకి రావడం పాలనా దక్షతకు నిదర్శనం" అని వివరించారు.

"రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అడ్డగోలుగా వాగుతున్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి కడుపు మంటతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుపతి కల్తీ నెయ్యి వివాదంలో చేయాల్సిందంతా చేసి.. కూటమి ప్రభుత్వంపై నిందలేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గేదే లేదన్నారు" అని మంత్రి కొల్లు హెచ్చరించారు.


"మచిలీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధిని వైసీపీ నాయకులు నిర్లక్ష్యం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన పేర్నినాని మచిలీపట్నం నియోజకవర్గానికి చేసిందేమిటి? కొడుకుతో గంజాయి అమ్మకాలు చేయించి, యువత జీవితాలను చిత్తు చేశాడు. మద్యం షాపులన్నీ గంపగుత్తగా హస్తగతం చేసుకుని జేబులు నింపుకున్నాడు. వైసీపీ ఆఫీసుల కోసం భూములు కేటాయించుకున్నారు తప్ప.. భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి యూనియన్ బ్యాంకు ముందుకొచ్చినా.. పనులు చేయకుండా అడ్డుకున్నారు. కానీ నేడు మచిలీపట్నం మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజునే జిల్లా కలెక్టర్ ఆ స్మారక భవనం ఫైల్‌పై సంతకం చేయడం అభినందనీయం. ఈ భవనం నిర్మాణం ద్వారా స్థానిక యువతకు శిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని పేర్కొన్నారు" పేర్కొన్నారు.

"మచిలీపట్నం మేయర్‌గా బలహీన వర్గాలకు అవకాశం రావడాన్ని జీర్ణించుకోలేక అభివృద్ధిని అడ్డుకున్నారు. మేయర్ పదవికి తగిన గౌరవం ఇవ్వకుండా మున్సిపాలిటీని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు. మచిలీపట్నం అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే రూ.73 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. రూ.13 కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టాం. 15వ ఆర్థిక సంఘంనుంచి రూ.16 కోట్లు తెచ్చుకున్నాం. త్వరలోనే మరో రూ.10 కోట్లు రానున్నాయని, రాబోయే మూడేళ్లలో మచిలీపట్నాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానాని" మంత్రి కొల్లు ధీమా వ్యక్తం చేశారు. సొంత బాబాయిని చంపి, తోడబుట్టిన చెల్లికి అన్యాయం చేసినోడు రాష్ట్రానికి న్యాయం చేస్తాడన్నట్టు వైసీపీ నేతలు మాట్లాడుతున్నారు. వంగవీటి రంగాను హత్య చేసినోళ్లను ఇంట్లో పెట్టుకుని విందులు ఇచ్చిన దుర్మార్గుడు పేర్ని నాని కాదా? అని కొల్లు నిలదీశారు. "రామానాయుడుపేట సెంటర్లో గతంలో ప్రజారాజ్యం దిమ్మ ఉంటే.. దాన్ని నేడు జనసేన దిమ్మ కట్టుకుంటే దాన్ని కూడా పేర్ని నాని రాజకీయం చేస్తున్నాడు. పోలీసులపై తిరుగుబాటు చేస్తున్నాడు. బందరు పేర్ని నాని జాగీరు అనుకుంటున్నాడేమో. రాష్ట్రంలో నడుస్తున్నది జగన్‌రెడ్డి బందిపోటు రాజ్యం కాదు. ప్రజలు ఎన్నుకున్న కూటమి ప్రభుత్వం" అని హెచ్చరించారు. బందరులో మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని మాట్లాడుతున్న పేర్ని నాని.. గతంలో వారి మద్యం షాపులో కల్తీ జరుగుతోందనే సమాచారంతో వెళ్లిన అధికారులపై దాడి చేయడం వాస్తవం కాదా? అలాంటి వాళ్లు కూడా ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.

ఉగాది పండుగ రోజున మంత్రి నారా లోకేశ్ తనయుడితో కలిసి ఇంట్లో పూజగదిలో పూజ చేస్తుంటే.. దాన్ని కూడా క్షుద్ర పూజ అంటూ వ్యాఖ్యానించడం అత్యంత దుర్మార్గం. హైందవ సంప్రదాయాలపై కనీసం కూడా నమ్మకం లేని జగన్ రెడ్డికి వంత పాడుతున్నాడు. హైందవ సంప్రదాయాలపై జగన్‌రెడ్డికి ఉన్న నమ్మకమేంటో నిన్న పూజల సందర్భంగా బట్టబయలైంది. వైసీపీ డ్రామా కంపెనీకి కాలం చెల్లిపోయింది. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కాకపోయినా.. ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అభివృద్ధిని అడ్డుకుంటామని ప్రయత్నిస్తే మాత్రం ఏమాత్రం సహించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## ముస్లింలకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

***మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి***



అమరావతి (చైతన్య రథం): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం త్యాగం, సహనం, దానధర్మాలు, ఆత్మశుద్ధివంటి ఉన్నత విలువలను మానవాళికి నేర్పించే పవిత్ర కాలమని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. నెలపాటు ఉపవాస దీక్షలు ఆచరించి, ఆధ్యాత్మికంగా ఎదుగుతూ సమాజంలో సహనాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే ఈ మహత్తర పండుగ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. శనివారం జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు దేశ అభివృద్ధిలో భాగస్వాములై, సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని బలపరుస్తున్నారని మంత్రి కొనియాడారు. కూటమి ప్రభుత్వం మత సామరస్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముస్లిం సోదరుల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తమపై చూపుతున్న ప్రేమ, ఆదరణకు ముస్లిం సోదరులు ఎల్లప్పుడూ కృతజ్ఞతాభావంతో ఉంటారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం శాంతి, సామరస్యాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షిస్తూ... అందరికీ మరోసారి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# 'బాబుతోనే జాబు'ను నిజం చేస్తున్నాం

- **ఏటా ప్రభుత్వోద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు**
- **మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్**
- **గతేడాది మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టుల భర్తీ**
- **6 వేలకుపైగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం**
- **20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం**
- **బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి**




సోమందేపల్లి/ శ్రీసత్యసాయి (చైతన్య రథం): బాబుతోనే జాబు గ్యారంటీ అనే నినాదాన్ని నిజం చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత అన్నారు. ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను జగన్ మోసం చేస్తే, టీచర్, పోలీసు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి మంత్రి నారా లోకేశ్ మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం చేశామని, ఉగాది సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కోసం దివ్యాంగుల శక్తి పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణం ఇలా అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత అన్నారు.

### మాట నిలబెట్టుకున్న లోకేశ్

ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. 10,060 ఉద్యోగాల భర్తీకి ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. ఇది రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు శుభవార్తన్నారు. అధికారంలోకి రాగానే 16 వేలకుపైగా టీచర్ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. జగన్ సహా వైసీపీ నాయకులు కోర్టుల్లో ఎన్ని కేసులు వేసినా, వాటిన్నింటినీ అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి నారా లోకేశ్‌ను కొనియాడారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు. బాబుతోనే జాబ్ గ్యారంటీ అనే నినాదాన్ని మాటలతో సరిపెట్టకుండా నిజం చేస్తున్నామన్నారు. ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని మండిపడ్డారు.

### ఘనంగా చౌడేశ్వరీదేవి జాతర

అంతకుముందు సోమందేపల్లిలో వెలసిన చౌడేశ్వరీ దేవిని మంత్రి సవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి సోమందేపల్లి వాసులు ఘన స్వాగతం పలికారు. జాతర ఏర్పాట్లు, సౌకర్యాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. వారంతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తనను కలిసి విలేకరులతో మాట్లాడుతూ, జాతర ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులను అభినందిస్తూ, జాతర సజావుగా నిర్వహణకు ఆలయం వరకూ సీసీ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో రూ.2.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి కల్పన వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంపై చౌడేశ్వరీ దేవి కృప ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మంత్రి సవిత వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు, చౌడేశ్వరీ దేవి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25 మందికి రూ.12.74 లక్షల

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయ నిధి**

**- రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్య రథం): రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 25 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12.74 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 1,36,240 మందికి 1241 కోట్లమేర ఆర్థిక, వైద్యసాయం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, కడియాల రాఘవన్,కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, వనుం వీరబ్రహ్మం, నారపురెడ్డి బలరాం, గున్నం వినోద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమ, సహనం, మానవత్వాల కలయికే రంజాన్

**రాష్ట్ర ప్రజలకు మైనారిటీ శాఖ మంత్రి**

## ఎన్ఎండీ ఫరూక్ ఈద్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): సహనం, ప్రేమ, దయ, సోదరభావం, పరోపకారం, సంతోషాల కలయికే రంజాన్ అని... ఈ సుగుణాలన్నీ ప్రజలకు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ రాష్ట్ర ప్రజలకు మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం నెలవంక కనిపించడంతో శనివారం దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఆయన ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన 'ఖురాన్' ఆవిర్భవించిన నెల రంజాన్ అని... ఈ మాసంలో ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నెలవంక కనిపించడంతో ప్రారంభమయ్యే రంజాన్ మాసం మళ్లీ నెలవంక వచ్చిన తర్వాతే ముగుస్తుందన్నారు. ప్రజలందరి జీవితంలో అల్లా ఆనందం నింపాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్నీ అధిగమించే శక్తిని అల్లా ప్రసాదించాలని, సమానత్వాన్ని, సోదరభావాన్ని పెంపొందించి మానవత్వాన్ని మూర్తిభవింపచేయాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు.

# పూర్ణ అంతిమయాత్రలో కొలుసు

- **జర్నలిస్టు మంత్రి పార్థసారథి నివాళి**
- **కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి**
- **ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**



విజయవాడ (చైతన్య రథం): వృత్తిపట్ల అంకితభావం, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండే సీనియర్ జర్నలిస్ట్, ఏబీఎన్ స్టేట్ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణచంద్రరావుకు రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి నివాళి అర్పించారు. విజయవాడ పటమటలోని పూర్ణచంద్రరావు నివాసానికి వెళ్లి పూర్ణకు పూలమాలతో మంత్రి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి ఓదార్చారు. పూర్ణ మృతికి కారణాలు, ఆయన ఎదుర్కొన్న అనారోగ్య సమస్యలపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధాతప్తశోక హృదయాలతో ఉన్న పూర్ణతో కలిసి పనిచేసే జర్నలిస్టులందరినీ మంత్రి ఓదార్చారు. పూర్ణ అంతిమయాత్రలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**పాత్రికేయ మిత్రునికి అశ్రునివాళి: పల్లా**

ఏబీఎన్ స్టేట్ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణచంద్రరావు అకాల మరణం తీవ్ర విషాదాన్ని కలిగించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. మూడు దశాబ్దాలపాటు జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన నిజాయితీ, నిబద్ధతకు ప్రతిరూపంగా నిలిచిన సీనియర్ పాత్రికేయుడని నివాళి అర్పించారు. వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయిన భావన కలుగుతోందన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందడం కలచివేసిందని, పరమపదించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానంటూ.. శోకతప్తులైన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## క్లైమాక్స్‌కు మదనపల్లె ఫైళ్ల దహనం కేసు

# ఇక పెద్దిరెడ్డి అరెస్ట్...?

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీసులో ఫైళ్ల దహనం కేసు ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరింది. కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ ముని తుకారాం, ప్రధాన అనుచరుడు మాధవరెడ్డిలను సీఐడీ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. విదేశాలనుంచి తిరిగొస్తున్న నిందితుల కదలికలపై నిఘా ఉంచిన సీఐడీ బృందం, తిరుపతి సమీపంలోని పనపాకం టోల్‌గేట్ దగ్గర ఇద్దరినీ అదుపులోకి తీసుకుంది. పెద్దిరెడ్డికి కుడిభుజాలుగా పేరున్న వీరిద్దరి అరెస్ట్ ఇప్పుడు చిత్తూరుజిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఇద్దరికి చిత్తూరు జిల్లా నాలుగో అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఏప్రిల్ 1వరకు రిమాండ్ విధించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పుంగనూరు, మదనపల్లె పరిసరాల్లో జరిగిన వేల కోట్ల భూకుంభకోణాలను కప్పిపుచ్చడానికే ఫైళ్లను తగలబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. 22ఏ భూములు.. నిషేధిత జాబితాలోవున్న ఈ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం, పేదల భూములను అక్రమంగా మ్యుటేషన్ చేయడం, కోర్టు కేసులు, విచారణల్లో ఉన్న కీలక పత్రాలను ఉద్దేశపూర్వకంగా తగులబెట్టడంవంటి ఆరోపణలున్నాయి.

కూటమి ప్రభుత్వం ఈ కేసును సవాల్‌గా తీసుకుంది. కేవలం కిందిస్థాయి అధికారులపై చర్యలతో సరిపెట్టకుండా, ఈ కుట్రవెనుక ఉన్న అదృశ్య హస్తం ఎవరిదనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. ఎవరి ఆదేశాల మేరకు ఫైళ్లకు నిప్పుపెట్టారు? ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? అన్న ప్రశ్నలకు ఇప్పుడు పట్టుబడిన నిందితుల ద్వారా సమాధానాలు లభించే అవకాశం ఉంది.

అరెస్ట్ అయిన ముని తుకారాం, మాధవరెడ్డి ఇచ్చే వాంగ్మూలం ఇప్పుడు అత్యంత కీలకం కానుంది. ఒకవేళ వీరు నోరు విప్పితే, ఈ విచారణ సెగ నేరుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి తగిలే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సీఐడీ విచారణ వేగవంతం కావడంతో త్వరలోనే మదనపల్లె భూకుంభకోణంపై పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

## శ్రీకాకుళం పార్లమెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ

# అకాల మరణంపట్ల టీడీపీ నేతల సంతాపం



మంగళగిరి (చైతన్య రథం): శ్రీకాకుళం పార్లమెంట్ మేనేజర్ జి మోహన్‌కృష్ణ అకాల మరణంపట్ల తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మోహన్‌కృష్ణ చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్ రాజశేఖర్, శ్రీశైలం ఆలయ కమిటీ మెంబర్ ఏవీ రమణ, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు రావిపాటి సత్యనారాయణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, పార్టీ నేత పాతర్ల రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ మోహన్ కృష్ణ క్రమశిక్షణ గల కార్యకర్తగా, సమర్థుడైన మేనేజర్‌గా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు.

ముఖ్యంగా శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిదని ప్రశంసించారు. నిరంతరం పార్టీ అభ్యున్నతికి శ్రమించిన ఆయన మరణం పార్టీకి ఒక గొప్ప కార్యకర్తను కోల్పోయినట్లయ్యిందని కొనియాడారు. మోహన్ కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రగతిలో నూతన అధ్యాయం

**●అనకాపల్లిలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ : ఎమ్మెల్యే గణబాబు**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు కాబోతున్న ఆర్సెలర్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ భారీ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ఈ నెల 23వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే గణబాబు వెల్లడించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని బంగారయ్యపేట మరియు జేవీ నక్కపల్లి పరిసరాల్లో సుమారు రూ.1,35,964 కోట్ల భారీ వ్యయంతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని, ఈ ప్లాంట్ ద్వారా తొలి దశలో 30,000 మందికి, మొత్తంగా 55,000 మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దాదాపు 2,200 ఎకరాల విస్తీర్ణంలో, ప్రాథమికంగా 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో (మొత్తం లక్ష్యం 17.8 మీ) ఈ ప్లాంట్ నిర్మించబడుతుంది. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని గణబాబు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల నిరంతర కృషితోనే ఈ స్థాయి పెట్టుబడి సాధ్యమైందన్నారు. స్టీల్ ప్లాంట్‌తో పాటు ఎర్త్ మూవర్స్ రూ.1,234 కోట్ల పెట్టుబడి పెట్టనుందని, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఫుడ్ ప్రాసెసింగ్ రూ.784 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్ సిటీ, క్లీన్ టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ సిటీ మరియు మెడ్ టెక్ జోన్లు ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చబోతున్నాయని తెలిపారు. సముద్రతీరం మరియు భూమి లభ్యత కారణంగా ఉత్తరాంధ్ర ఇప్పుడు పరిశ్రమల కేంద్రంగా మారుతోందని, ఈ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీకాకుళంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



శ్రీకాకుళం (చైతన్యరథం): పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఎమ్మెల్యే ఇంటి వద్ద గల కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే కూన రవికుమార్... సమస్యలు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజాదర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి వినతిపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలని స్పష్టం చేశారు.

## అభివృద్ధి వైపు పెద్ద అడుగు - అనకాపల్లిలో భారీ స్టీల్ ప్లాంట్

**● యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే తోయక వెల్లడి**

కురుపాం (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. 2024లో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఆర్సెలార్ మిట్టల్ -- నిప్పాన్ స్టీల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారని తెలిపారు. దాని ఫలితంగా రూ.1.35 లక్షల కోట్ల వ్యయంతో అనకాపల్లి జిల్లాలో భారీ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌గా నిర్మించబడనున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 55 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తొలిదశలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించబడనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మార్చి 23 సోమవారం నాడు అనకాపల్లి జిల్లాలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సముద్ర తీరానికి సమీపం, విస్తారమైన భూమి లభ్యత వంటి అనుకూల పరిస్థితుల కారణంగా ఉత్తరాంధ్ర ప్రాంతం పరిశ్రమలకు కేంద్రంగా మారుతున్నదని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం రైల్వే హాల్టులు

**●హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో విశాఖ - గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకే రైల్వే హాల్టుల కోసం కృషి చేయడం జరిగిందని ఇందులో భాగంగానే సుదీర్ఘ కాలంగా నిరీక్షణలో ఉన్న ప్రతిపాదనలను కొలిక్కి తీసుకువచ్చే విధంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సంప్రతింపులు జరిపి హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ లో విశాఖ - గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్ ను సాధించామని వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. హరిశ్చంద్రపురం వద్ద హాల్ట్‌ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1996లో దివంగత నేత, అప్పటి కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఈ ప్రాంత రైల్వే సమస్యలపై వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. పార్లమెంట్ వేదికగా గళం వినిపించారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు గాను రూ.602 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## అర్సెలర్ మిట్టల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**●ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



పాతపట్నం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సంబంధించి పాతపట్నం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తూరు మండలం కురుగాం గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి 23న జరగనున్న ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా 42 క్లస్టర్లలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా సుమారు 20,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 55,000 నుంచి 60,000 వరకు పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్లు, విద్యుత్, కాలువలు వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సభలు, బైక్ ర్యాలీలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే "Thank You CM" కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇన్‌ఛార్జులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య తీర్చటమే కూటమి సర్కార్ ప్రధాన ధ్యేయం

**●ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయం : ఎమ్మెల్యే శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ వైస్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిం. నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## యువగళం హామీని నిలబెట్టుకున్న లోకేష్... హర్షం వ్యక్తం చేసిన గిడ్డి ఈశ్వరి

పాడేరు (చైతన్యరథం): ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా యువగళం పాదయాత్రలో ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఆనాడు నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి... విద్యాశాఖ మంత్రి ఆ హామీని నిలబెట్టుకున్నారని పాడేరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఉగాది కానుకగా ప్రజా ప్రభుత్వం యువగళంలో ఇచ్చిన హామీను నిలబెట్టుకుంటూ జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం పాడేరులో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 1060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏ మాదిరిగా పనిచేస్తుందో ఈ జాబ్ క్యాలెండర్‌తో నిరూపణ అయిందన్నారు. ఇప్పుడు విడుదల చేసిన పదివేల అరవై ప్రభుత్వ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌లో ఉన్నత విద్య, పాఠశాల విద్యతో కలిపి 3500, పోలీస్ శాఖ 2778, గ్రూప్- 1 91 ఇతర శాఖలో 928 గ్రూప్ 2- 750 ఇంజినీరింగ్ ఇతర శాఖలో 1,000కు పైగా పోస్టులు విడుదల చేసినట్లు తెలిపారు. సంక్షేమం అభివృద్ధితో పాటు ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు నడుస్తుందని చెప్పారు.

## సమస్యలు ఆలకిస్తూ... ఆప్యాయంగా పలకరిస్తూ...

**● నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో నందిగాం, టెక్కలి మండలాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతులు మర్పించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించి, వారు వివరించిన సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. అనంతరం సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది వృద్ధులు తమ పేదరిక పరిస్థితిని వివరించి, తమకు స్వంత ఇల్లు లేదని, ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి, అర్హతను పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అలాగే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరిన వారికి, ప్రభుత్వం త్వరలోనే ఆ ప్రక్రియను పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భవన్, గురజాడ కళాక్షేత్రం సందర్శకులకు రక్షిత తాగునీరు



విశాఖపట్నం (చైతన్యరథం): వీఎంఆర్‌డీఏ కార్యాలయం, చిల్డ్రన్ ఏరినా, గురజాడ కళాక్షేత్రంకి వచ్చే సందర్శకుల కోసం రక్షిత తాగునీరు అందించేందుకు ఆర్‌ఓ ప్లాంట్‌లు అందుబాటులోకి తీసుకువచ్చామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. వీఎంఆర్‌డీఏ కార్యాలయం, గురజాడ కళాక్షేత్రం ఆవరణలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్‌లను మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... వేసవిలో సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు శుద్ధపరచబడిన నీటిని దీవిస్ సంస్థ వారి తమ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వాటర్ ప్లాంట్‌లు ఒక్కొక్కటి సుమారు రూ.8 లక్షల ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పర్యాటకులకు మరింత మేలు జరిగేలా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖని పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందన్నారు. ఉద్యోగ భవన్ లో వివిధ శాఖల కార్యాలయాలు ఉన్న నేపథ్యంలో అనేక మంది ప్రజలు తమ తమ పనులపై నిత్యం ఇక్కడకి వస్తుంటారని వారందరికీ ప్రయోజనం కలిగేలా కార్యాలయ ఆవరణలో చల్లటి రక్షిత మంచి నీరు అందించాలని భావించామని, వీటిని ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఐఏఎస్ అధికారి రాము యువతకు స్ఫూర్తి : ఎంపీ కలిశెట్టి



ఎచ్చెర్ల (చైతన్యరథం): జి.సిగడం మండలం, నడిమివలస గ్రామానికి చెందిన సౌరోతు రాము ఇటీవల ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లో 463 ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు సెలెక్ట్ అయిన రాము తల్లిదండ్రులను వారి నివాసంలో కలిసి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సత్కరించారు. అనంతరం ట్రైనింగ్‌లో ఉన్న రాముతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... రాము పేద కుటుంబంలో పుట్టి, తండ్రి లేకపోయినా తల్లి సంరక్షణలో పెరిగి తల్లి కష్టాన్ని గుర్తించి గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని వారి ఆశయ సాధనకు నిరంతర కృషితో క్రమశిక్షణ, అంకిత భావం, పట్టుదలతో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ 463 ర్యాంక్ సాధించి ఐఏఎస్‌కు సెలెక్ట్ అయిన సౌరోతు రాము అందరికీ ఆదర్శప్రాయంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఎలా పుట్టాం అనేది ముఖ్యం కాదు, ఏ విధంగా జీవించామన్నదే ముఖ్యం అనే సామెతకు రాము నిదర్శనంగా నిలిచారని కొనియాడారు.

## పెన్షన్ మంజూరు చేసి ఆదుకోండి... ఎమ్మెల్యేకు మహిళ వినతి



విజయనగరం (చైతన్యరథం): అప్పులను కోల్పోయిన తనకు ప్రభుత్వం ఒంటరి మహిళగా గుర్తించి పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని విజయనగరం పట్టణానికి చెందిన కెల్ల మహాలక్ష్మీ ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. చిన్న వయస్సులో తన కుమారుడు, కోడలు మృతి చెందడంతో వారి ఇద్దరి బిడ్డలు తన వద్ద ఉంటున్నారని, వారికి పోషించే శక్తి తనకు లేదని పెన్షన్ అందించాలని కోరింది. బాధితురాలి దీనస్థితి చలించిపోయిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతి జిల్లా కలెక్టర్‌కు విషయాన్ని తెలియజేసి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను బాబామెట్ట కేజీబీవీలో 9వ తరగతికి, కెల్ల రోహిత్‌ను నెల్లిమర్లలో గల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో 8వ తరగతికి ప్రవేశం కల్పిస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేశారు. ఇద్దరు పిల్లలకు "మిషన్ వాత్సల్య పథకం" ద్వారా ప్రభుత్వం నెలకు రూ.4,000లు చొప్పున 3 సంవత్సరాల వరకు ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. తన సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ. 7.43 లక్షల విలువైన చెక్కులను ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న ఆనందపురం, పద్మనాభం, జీవీఎంసీ 1, 5 వార్డులకు చెందిన 9 మందికి ఆర్థిక సాయం చెక్కులు అందించారు.

పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ చెప్పారు. గతం కంటే ఎంతో వేగంగా సీఎం సహాయ నిధి అందుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాతారాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, తమ్మిన సూరిబాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, దండి వెంకటేష్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కాకర రమణ, కురుమిన లీలావతి, సూరాల సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

**●అధికారుల ఆత్మీయ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గంను అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపేందుకు, ప్రజలకు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా మనమంతా ఎప్పట్లాగానే కలిసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం రాత్రి పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులతో పాలకొల్లులోని మంత్రి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి రామానాయుడు కుటుంబ సమేతంగా ఆహ్వానం పలికారు. ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి అధికారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, "ప్రజలకు సేవ చేసే భాగ్యం మనకు దక్కడం పూర్వజన్మ సుకృతం. ఉద్యోగాన్ని కేవలం ఉపాధిగా కాకుండా 'సేవా భాగ్యంగా భావించాలి" అని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వినయం, సహనం అవసరమని, ప్రజలను యజమానులుగా భావించి మాట్లాడాలని అన్నారు. వారి సమస్యలను సాధ్యమైనంత మేర పరిష్కరించే ప్రయత్నం చేయాలని, అది ఇచ్చే ఆనందం అపారమని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో పనిచేస్తున్న అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించిన మంత్రి, వారి సూచనలు తనను ముందుకు నడిపిస్తున్నాయని చెప్పారు. "మన నియోజకవర్గం ఒక కుటుంబంలా ఉంది. మీరు, నేను అందరం కుటుంబ సభ్యులమే. ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహించాలి" అని అన్నారు. ప్రజలను పదేపదే తిరగనివ్వకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, సాధ్యం కాకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అధికార యంత్రాంగం పనితీరుపైనే ప్రభుత్వానికి మంచి పేరు ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పర్యటనలు చేసి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, పథకాల అమలు పట్ల పర్యవేక్షణ చేయాలని, లోటుపాట్లు ఉంటే సరిదిద్దాలని ఆదేశించారు. పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. "నేను ఎమ్మెల్యేను, మంత్రిని అన్న భావన నాకు లేదు. నేను మీలో ఒకడిని, మీ ఆత్మీయుడిని. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని పేర్కొన్నారు. చివరిగా, అందరూ కలిసి పనిచేసి పాలకొల్లు అభివృద్ధిని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపి ప్రజల ప్రశంసలు పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్డీవో దాసి రాజు, నర్సాపురం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ రఘువీర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు లోకేష్

**●టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



చింతలపూడి (చైతన్యరథం): యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం చాలా సంతోషదాయకమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు అన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలుపుతూ జంగారెడ్డిగూడెంలో మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం గత సంవత్సరం మెగా డీఎస్సీ, పోలీసు నియామకాలు చేపట్టడం ఈ సంవత్సరం ఉపాధ్యాయ, పోలీసు, గ్రూప్ 1 పోస్టులతో పాటు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీ అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కొందరు ప్రతిపక్ష నేతలు జాబ్ లెస్ క్యాలెండర్ అని ఎగతాళి చేస్తూ విమర్శలు చేస్తున్నారని, వారికి భవిష్యత్తులో ప్రజలు ఆ 11 సీట్లు కూడా ఇవ్వరని శ్యామ్ చంద్ర శేషు అన్నారు.

# అందరికీ చేరువలో నాణ్యమైన వైద్యసేవలు

## ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు ఎమ్మెల్యే కావ్య శంకుస్థాపన



అందరికీ చేరువలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో దాతలు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతుల సహకారంతో డాక్టర్ బచ్చు అమర నూతన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ నూతన వైద్యశాల కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మరి కొన్ని సేవలు ఈ ఆరోగ్యం కేంద్రంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. హైవే కి పక్కనే ఈ హాస్పిటల్ ఉండటం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. దాతలు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతుల సేవాభావాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. వ్యక్తి జీవితంలో ప్రొఫెషనల్, కుటుంబ, సామాజిక మరియు ఆధ్యాత్మిక లక్ష్యాలలో సమతౌల్యం సాధించడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలవవచ్చన్నారు. బచ్చు కృష్ణకుమార్ దంపతులు ఈ నాలుగు రంగాల్లోనూ విజయాన్ని సాధించిన అరుదైన వ్యక్తులని కొనియాడారు. ఇక బోగోలు మండలం ఒకప్పుడు జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ప్రాంతమని, ప్రస్తుతం వెనుకబడిన పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీద జ్యోతి, టీడీపీ బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, చిలకపాటి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, దాతలు బచ్చు కృష్ణ కుమార్, సంధ్య, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో అరవ రాధాకృష్ణ, కుంచాల తిరుమలేష్, లక్కాకుల మాధవరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# 28న వింజమూరుకు సీఎం చంద్రబాబు

## ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు (చైతన్యరథం): వింజమూరు మండల కేంద్రంలో ఈ నెల 28వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ స్వయంగా సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, ప్రజలకు ఉపయోగకరంగా, పరిపాలనా పరంగా ఆదర్శప్రాయంగా జరిగేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పర్యటనకు సంబంధించిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్యమంత్రి పాల్గొననున్న సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజల రాకపోకల సౌకర్యం, పార్కింగ్, త్రాగునీరు, విద్యుత్, పారిశు ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే భద్రతా ఏర్పాట్లను కూడా సమీక్షిస్తూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అంతరాయాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రతి చిన్న విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్ల పురోగతిని తెలుసుకుని, ఇంకా చేపట్టవలసిన పనులపై తగిన మార్గదర్శకాలు అందించారు. నిర్ణయించిన గడువులోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో ముఖ్యమంత్రి పర్యటన ఎంతో ప్రాధాన్యత కలిగినదని పేర్కొంటూ, ఈ పర్యటన వింజమూరు మండలానికి మరింత అభివృద్ధి దిశగా కొత్త ఊపునిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన విజయవంతం కావడానికి అధికారులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి వెల్లడి



మార్కాపురం (చైతన్యరథం): అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలంలోని మీర్జాపేట గ్రామం లో ఏర్పాటుచేసిన " రైతన్న మీకోసం ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతను బట్టి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ని కష్టాలు ఉన్న ఎంత లోటు బడ్జెట్ ఉన్న రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తొమ్మిది లక్షల కోట్ల లోటు బడ్జెట్ సరిజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధిని మరిచి పాలన చేసిన వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం హేయమన్నారు. జిల్లా ఎందుకు అని వైసిపి నాయకులు మాట్లాడుతున్న మాటలను ఆయన ఖండించారు. జిల్లా అభివృద్ధి ఏమిటో ముందు ముందు తెలుస్తుందన్నారు. మార్కాపురం హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న యువత ప్రతి గ్రామంలో పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతు తెలపాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు లోకేష్, పవన్ కళ్యాణ్‌కు మనందరం అండగా నిలవాలన్నారు ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ ముందుకు దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అన్ని శాఖల అధికారులు, తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, మీర్జా పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతపై శ్రద్ధ వహించాలి

దర్శి (చైతన్యరథం): అద్దంకి రోడ్‌లోని గురుకుల పాఠశాలను శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ, మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, సరఫరా, తాగునీటి వసతి, ఇతర సౌకర్యాలు పాఠశాలలో ఉన్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగాలేకపోతే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఆ తర్వాత భోజనం నాణ్యతపై యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆదేశానుసారం ప్రజల ప్రతినిధిగా పాఠశాలకు విచ్చేసి పరిస్థితులను తెలుసుకున్నామని ఆమె తెలిపారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి అభ్యాసం, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, విద్యాబోధన విధానాన్ని కూడా పరిశీలించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పరిశుభ్రత... తాగునీరు... తదితర అంశాలపై శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్నా, కౌన్సిలర్ ఇత్తడి సునీత దినకర్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# ముమ్మరంగా ములుమూడి కలుజు మీద బ్రిడ్జి పనులు



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని ములుమూడి గ్రామంలో 42.50 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న ములుమూడి కలుజు మీద బ్రిడ్జి పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. ములుమూడి కలుజు మీద బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని కోటంరెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నామన్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంఛార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కో ఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, నీటి సంఘం అధ్యక్షుడు అట్ల నరసయ్య, టీడీపీ నాయకులు పులి రాంగోపాల్, సోడెం భాస్కర్, దబ్బుగుంట శ్రీనివాసులు, అబ్దుల్లా, పరుచూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పన సీఎం చంద్రబాబు ప్రభుత్వంతోనే సాధ్యం

**ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ విడుదల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన**



రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా... ఉద్యోగాల కల్పన జరగాలన్నా...అది ఒక ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తాజాగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉగాది సందర్భంగా ఇచ్చిన కానుకగా ఆమె అభివర్ణించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో నారా లోకేష్ నిరుద్యోగుల సమస్యల గురించి తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక ప్రణాళికాబద్ధంగా ఉద్యోగాలు కల్పన జరుగుతోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల్ని ప్రాధాన్యతల వారిగా భర్తీ చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. దేశ విదేశాల్లో పర్యటిస్తూ పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ఈ 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా వివిధ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క టీచర్ పోస్ట్ అయినా భర్తీ చేశారా అని నిలదీశారు. ఇప్పుడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. ఇందులో కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో నియామకాలు చేపడుతుందన్నారు. అభ్యర్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా మంత్రి లోకేష్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో కనీసం ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా అని ప్రశ్నించారు. అసలు ఆయన పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రాప్తాడుకు జాకీ పరిశ్రమను తీసుకొస్తే జగన్ ప్రభుత్వంలో కమీషన్ల కోసం ఆ సంస్థను వెళ్లగొట్టారన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక అదే స్థానంలో రేమాండ్స్ సంస్థను తీసుకొచ్చామన్నారు. ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యలే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు కూడా చూశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యువతకు ఒక నమ్మకం ఏర్పడిందని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలుంటాయన్న భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కల్పిస్తున్నారని స్పష్టం చేశారు.

# అకాలవర్షం బాధితులను ఆదుకుంటాం

**దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



శింగనమల (చైతన్యరథం): నార్పల మండలం గంగనపల్లి గ్రామంలో ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న అరటి తోటలను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం తరఫున సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం గ్రామంలోని నారాయణస్వామి అనే రైతు ఈదురు గాలులకు నేలకొరిగిన కాకర పంట ధ్వంసమయింది. రైతుకు మూడు లక్షల రూపాయల నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి బుధవారం సాయంత్రం పంటను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపించి రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ హెచ్ ఓ అధికారి శైలజ, రైతు నారాయణస్వామి, శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సోమశేఖర్, ఓబుల్ పతి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ప్రతి ఉగాదికి 'జాబ్ క్యాలెండర్'

# యువతకు ప్రభుత్వం భరోసా

రాజంపేట (చైతన్యరథం):గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అవినీతి, అరాచకాలతో విద్యార్థి, యువత భవిష్యతను ప్రశ్నార్థకం చేశారని రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి. ప్రసాద్ బాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే 20 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తూ 20 నెలల్లో సుమారు 6.30 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉగాది సందర్భంగా భారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు జాబ్ క్యాలెండర్ లో విద్య, పోలీస్ శాఖకు పెద్ద పీట వేస్తున్నట్లు వెల్లడించారు ఇప్పటికే మెగా ఊజా ని విజయవంతంగా పూర్తి చేసి నేడు మరో సారి డీఎస్సీతో పాటు 3వేల జూనియర్ లెక్చరర్ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పలు య్శరీనివర్శిటీ లలోని 15 వందల అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం, 1000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు గ్రూప్ 1, గ్రూప్ 2లో 600 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నియామకాల వరకు పారదర్శకతతో ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం వ్యవహరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తుందని నిరుద్యోగులకు భరోసా ఇచ్చారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో 2.30 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారం చేపట్టగానే నిరుద్యోలను మోసం చేయడం దుర్మార్గమన్నారు . రాష్టానికి పెట్టుబడులు తీసుకు రావడం విఫలమై ఉన్న కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి 34 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడారని మండి పడ్డారు. 24% నిరుద్యోగంతో దేశంలో మొదటి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపి సుమారు 5000 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారకుడు అయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటి వరకూ ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 కల్పించారన్నారను. డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్యయ్యాయన్నారు. ఎంఎస్ఎంఈల నుంచి 2,48,906 ఉపాధి కలిగిందన్నారు. జాబ్ ఫెయిర్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా: 1,46,627 మందికి పరిశ్రమల రంగంలో 95,174 మందికి, ఫుడ్ ప్రాసెసింగ్లో 64,03, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్లో 13,86 పర్యాటక రంగం 5,028, నిరుద్యోగుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు కు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# మానవత్వం పరిమళించిన మంత్రి లోకేశ్

**జాబ్ క్యాలెండర్ విడుదలపై గడుపూటి నారాయణస్వామి స్పందన**




అనంతపురం (చైతన్యరథం): ఉగాది పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు భారీ శుభవార్త అందించింది. 10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతలో కొత్త ఆశలు నింపింది. నాడు యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలుపుతూ, దివ్యాంగులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి ఆయన చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "బాబు వస్తేనే జాబ్ వస్తుంది" అనే నమ్మకాన్ని మరోసారి కూటమి ప్రభుత్వం నిజం చేసి చూపిందని పేర్కొన్నారు. అలాగే, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని తూచ తప్పకుండా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని, ఆయన నాయకత్వంలో పని చేయడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు గంగన్న , రాజశేఖర్, మాబు, గంగానాయుడు, మోహన్, కృష్ణ, నరసింహులు, భాస్కర్ రెడ్డి, జనార్ధన్, పామిడి కేశవ, దివ్యాంగులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం

## పెన్సిల్వేనియాలో ఏప్రిల్ 11న భారీ సాంస్కృతిక పోటీలు

## గ్రేటర్ డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**డెలావేర్:** గ్రేటర్ డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం (TAGDV) తన 52 ఏళ్ల ఘన చరిత్రలో భాగంగా 2026 సంవత్సరపు వార్షిక ఉగాది సాంస్కృతిక పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలుగు భాష, సంస్కృతిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ వేడుకలకు రూపకల్పన చేశారు.

**సమయం:** ఏప్రిల్ 11 (శనివారం) ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం.

**వేదిక:** పెన్సిల్వేనియాలోని భారతీయ టెంపుల్ (Bharatiya Temple, 1612 County Line Rd, Chalfont, USA)

**అంశాలు:**

గానం: క్లాసికల్, నాన్-క్లాసికల్ సింగింగ్.

నృత్యం: క్లాసికల్, నాన్-క్లాసికల్ డ్యాన్స్.

భాష: తెలుగు మాట్లాడే పోటీలు


ప్రెసిడెంట్ తులసి రామ్‌మోహన్‌రావు తాళ్లూరి నేతృత్వంలో హరీష్ అన్నబత్తిన (వైస్ ప్రెసిడెంట్), సురేష్ బొందుగుల (సెక్రటరీ), శ్రీకాంత్ చుండూరి (జాయింట్ సెక్రటరీ), మధు బూదాటి (ట్రెజరర్), శివ అనంతుని (జాయింట్ ట్రెజరర్)

మెంబర్స్ ఎట్ లార్జ్: నీలవేణి కందుకూరి, భాస్కర్ మక్కెన, విక్రమ్ అర్జుల, కవిత కురుకుంద, గౌరి కర్రోతు, లావ కుమార్ ఇనాంపూడి, సునీత సిద్ధపురెడ్డి, కృష్ణ నందమూరి, సురేష్ యలమర్తి పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయి.

**రిజిస్ట్రేషన్ వివరాలు:** ఆసక్తి గల వారు వెబ్‌సైట్ ద్వారా లేదా ఇమేజ్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు (215) 353-6798 నెంబరును సంప్రదించవచ్చు.

# 'తానా' ఆధ్వర్యంలో జూన్ 6న శ్రీనివాస కళ్యాణం

**న్యూయార్క్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' న్యూయార్క్ టీమ్ ఆధ్వర్యంలో జూన్ 6వ తేదీన శ్రీ శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా




నిర్వహించనున్నట్టు న్యూయార్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు తెలిపారు. తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ వేడుకలో కమ్యూనిటీ సభ్యులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. న్యూయార్క్ టీమ్ సభ్యులైన సుచరిత అనంతనేని, రజిత కల్లూరి, జితేంద్ర యార్లగడ్డ, దిలీప్, ముసునూరు, ప్రసాద్ కోయి, శ్రీనివాస్ నాదెళ్ల కార్యక్రమ ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు. ఈ వేడుకకు సంబంధించిన మరిన్ని వివరాలకు (347) 668-9861 నెంబరును సంప్రదించవచ్చని శ్రీనివాస్ భర్తవరపు వివరించారు.





## సీబీఎన్ పుట్టినరోజున...

# కువైట్‌లో మహా రక్తదాన శిబిరం

## ఎన్ఆర్ఐ టీడీపీ-కువైట్ విభాగం నిర్ణయం

**కువైట్:** దార్శనికుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఏప్రిల్ 20న కువైట్‌లో మహా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. కువైట్ సాల్మియాలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.

సీబీఎన్ 50 సంవత్సరాల మహోన్నత రాజకీయ ప్రస్థానం, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 29న... ఎన్ఆర్ఐ టీడీపీ-కువైట్ ఆధ్వర్యంలో కువైట్ అడాన్ హాస్పిటల్‌లో "మహా రక్తదాన శిబిరం" నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలపడం కోసం 75ఏళ్ల వయసులో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న నిత్య కృషీవలుడు చంద్రబాబునాయుడు. ఆయన నాయకత్వంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, బ్లాక్ స్టోన్ వంటి సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి చంద్రబాబు బ్రాండే ప్రధాన కారణం. ఏపీని ప్రగతి పథంలో పరుగులు తీయిస్తున్న తమ అభిమాన నేత సీబీఎన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎన్ఆర్ఐ టీడీపీ-కువైట్ విభాగం నిర్ణయించింది.

ఈ మహత్తర కార్యక్రమానికి ఎన్టీఆర్ సేవా సమితి, సుగవాసి యువ సేన, వెంకటయ్య సేవా సమితి, జనం మనం ఫౌండేషన్, నేస్తం ఫౌండేషన్ మరియు ఇతర సేవా సంస్థలు సంఘీభావం తెలిపి విజయవంతం చేయడానికి ముందుకు వచ్చాయి. ఈ రక్తదాన శిబిరం చంద్రబాబునాయుడు సేవా సిద్ధాంతానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఆయన ప్రేరణతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గల్ఫ్ కౌన్సిల్ సభ్యుడు కోడూరి వెంకట్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ మహా రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణాలను కాపాడే ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మహా రక్తదాన శిబిరం పోస్టర్‌ను వెంకట్ కోడూరి విడుదల చేశారు. సమావేశంలో ముస్తాక్ ఖాన్, రెడ్డయ్య చౌదరి, రమేష్ కొల్లపనేని, రవి మలిశెట్టి, రామకృష్ణ పేరూరు, కరిముల్లా సయ్యద్, రెడ్డి శేఖర్ కంచన, వెంకీ చౌదరి, నాజర్ సాబ్, జిలానీ, కువైట్ ఆంధ్ర భాష, నారాయణమ్మ, దేవి, సరోజ, విజయ, నాగూర్, రాము, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహా రక్తదాన కార్యక్రమం వివరాలు**

**స్థలం: అద్వాన్ హాస్పిటల్**

**తేదీ: 17 ఏప్రిల్ 2026 (శుక్రవారం)**

**సమయం: ఉదయం 9 గంటల నుంచి**






# అంధత్వ రహిత సమాజమే లక్ష్యం

## నేత్ర నిధి కోసం సంగీత, నృత్య ప్రదర్శన

## 'శంకర నేత్రాలయ'కు రూ.1.25 కోట్లు సేకరించిన ప్రవాస భారతీయులు

**ఎడిసన్ (యూఎస్ఏ):** భారతదేశంలోని నిరుపేద గ్రామాల్లో అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా శంకర నేత్రాలయ (యూఎస్ఏ) నిర్వహించిన 'మ్యూజిక్ అండ్ డాన్స్ ఫర్ విజన్' ఎడిసన్‌లోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 350 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ వేడుకలో సుమారు రూ.1.25 కోట్ల నిధులను సేకరించారు. ఈ మొత్తంతో దాదాపు 2,300 ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలు నిర్వహించి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపనున్నారు. కార్యక్రమంలో భాగంగా న్యూజెర్సీలోని ప్రముఖ నృత్య అకాడమీలు తమ ప్రతిభను చాటాయి.

**పాల్గొన్న అకాడమీలు:** లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమీ యూఎస్ఏ, కూచిపూడి డాన్స్ సెంటర్, నాట్యతత్వ శ్రీ సాయి వెంకటేశ్వర ఫైన్‌ఆర్ట్స్, కలగంగోత్రి ఫౌండేషన్, సిద్ధేంద్ర కూచిపూడి ఆర్ట్ అకాడమీ, చిన్మయి నృత్యాలయ, సౌపర్ణిక డాన్స్ అకాడమీ, చైతన్య జుగ్రు, కూచింద్రియా డాన్స్ గ్రూప్. పౌరాణిక కథలు, జానపద, సినీ నృత్యాలతో వేదిక కళకళలాడింది. పద్మ మోనా, రాధిక గన్నే నేతృత్వంలో నిర్వహించిన ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**ముఖ్య అతిథులు, గౌరవ సత్కారాలు:**

ప్రసాద్‌రెడ్డి కాటమ్‌రెడ్డి: శంకర నేత్రాలయ యూఎస్ఏ బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా న్యూజెర్సీ రాష్ట్ర సెనేట్, జనరల్ అసెంబ్లీ సంయుక్త శాసన తీర్మానాన్ని జారీ చేసి సన్మానించాయి.

బాలరెడ్డి ఇందుర్తి: సంస్థ అధ్యక్షుడి అసాధారణ నాయకత్వానికి న్యూజెర్సీ రాష్ట్రం, ఎడిసన్ మేయర్ సమీప్ జోషి నుంచి అధికారిక గుర్తింపు పత్రాలు అందుకున్నారు.

డాక్టర్ రాజేంద్ర మోడీ: సలహాదారుల మండలి సభ్యులు, దాత అయిన ఈయన్ను దీర్ఘకాలిక సేవలకు సన్మానించారు. కమిషనర్ ఎమెరిటస్ ఉపేంద్ర చివుకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఉదారత చాటుకున్న 'అడాప్ట్-ఎ-విలేజ్' దాతలు:**

డాక్టర్ రాఘవరెడ్డి గోసాల, డాక్టర్ ప్రియా కొర్రపాటి, వెంకట్ కన్నన్, ప్రతాప్ జక్కా, శ్రీని, జ్యోతి బిక్కుమల్ల, సతీష్ రామయ్యాపిళ్లై, కలైవాణి పన్నీర్‌సెల్వం, రవి రెడ్డి మరక, డాక్టర్ ఎస్.యెజ్ఞాసుబ్రమణియన్, డాక్టర్ శేషాకుమారిమూర్తి, డాక్టర్ శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్ ఈమని, శంకర్ శెట్టి.

కోర్ టీమ్: సుధాకర్ ఉప్పల, ఇందిరా దీక్షిత్, దాము గేదల, ప్రమీల గోపు నేతృత్వంలో వాలంటీర్లు అలుపెరుగని కృషి చేశారు.

వ్యాఖ్యాత: బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు డాక్టర్ రెడ్డి ఊరిమిండి కార్యక్రమాన్ని నడిపించారు.

**ఆశీర్వాదాలు:** సాయి దత్త పీఠం వ్యవస్థాపకులు రఘు శర్మ శంకరమంచి ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అతిథులను ఆశీర్వదించారు.

**సహకారం:** కోశాధికారి మూర్తి రేకపల్లి, శ్రీధర్ రెడ్డి తిక్కవరపు, ఆది మోరెడ్డి, రేఖారెడ్డి, నీలిమ గడ్డమనుగు, మీడియా మిత్రులు శ్రీధర్ చిల్లర, సింహా సహకారం అందించారు.

మరింత సమాచారం, విరాళాల కోసం www.sankaranethralayausa.org సందర్శించాలి. (855) 463-8472కు కాల్ చేయొచ్చు. పన్ను మినహాయింపు అర్హత కలిగిన విరాళాలను మెయిల్ ద్వారా పంపవచ్చు.





# ఉగాదితో సరికొత్త ఆరంభాలకు శ్రీకారం

## ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ, విపక్షనేత రాహుల్ శుభాకాంక్షలు



ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి ప్రారంభం, అలాగే దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో జరుపుకొనే నూతన సంవత్సర వేడుకల సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు.

ఈ పండుగలు హిందూ కొత్త సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తూ ఆశలు, అవకాశాలు, సంతోషాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ఈ మేరకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల ప్రజలకు వేర్వేరుగా ప్రత్యేక లేఖలు రాసి శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది జీవితపు పరమార్థాన్ని వివరిస్తుందని, ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంతో ఎదుర్కొంటూ విజయాలను కృతజ్ఞతతో స్వీకరించాలని ప్రోత్సహిస్తుందని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా సోషల్ మీడియా వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హిందూ నూతన సంవత్సర పండుగలు సరికొత్త ప్రారంభాలకు సంకేతమన్నారు. ఈ వేడుకలు ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను, సరికొత్త ఆరంభాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో తారురోడ్డు నిర్మాణం

## పైలట్ ప్రాజెక్టు విజయవంతం

స్వచ్ఛభారత్ మిషన్ కింద ఛత్తీస్ గఢ్‌ని సర్గుజా జిల్లా మైన్పాట్ ప్రాంతంలో చేపట్టిన ప్లాస్టిక్ వ్యర్థాలతో రహదారులు నిర్మించే పైలట్ ప్రాజెక్టు విజయవంతమయింది. ఒక కిలోమీటరు మేర ప్లాస్టిక్ వ్యర్థాలు కలిపిన తారు, కంకరలతో రోడ్డు వేశారు. దీంతో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్వై) కింద రహదారి నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను విస్తృతంగా ఉపయోగించేందుకు మార్గం సుగమం అయింది. మైన్పాట్ ప్రాంతంలో ప్లాస్టిక్ రహదారుల నిర్మాణానికి అవసరమైన సామగ్రి తయారీకి ఒక పరిశ్రమను కూడా ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్మించే రహదారులు సాధారణ రోడ్ల కన్నా ఎక్కువ మెరుపు కలిగి ఉంటాయి. పర్యావరణ సమస్యగా మారిన ప్లాస్టిక్కు నిర్మాణ కార్యకలాపాల్లో ఉపయోగించడం వల్ల పరిసరాలూ శుభ్రమవుతాయి. రహదారి నిర్మాణంలో వాడే తారు బరువులో 8 శాతం మేర ప్లాస్టిక్ కలుపుతామని పీఎంజీఎస్వై ఇంజినీరు వికాస్ కౌశిక్ తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద మహిళా స్వయం సహాయక బృందాలు సేకరించే ప్లాస్టిక్ వ్యర్థాలకు కిలోకు రూ.25 చొప్పున చెల్లిస్తుండటంతో నిరుపేద మహిళలు లబ్ధి పొందుతున్నారు.





# సాధారణ స్థాయికి ఎల్పీజీ గ్యాస్ గిరాకీ
## వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

గృహ వినియోగ ఎల్పీజీ బుకింగ్లు క్రమంగా సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా హర్మూజ్ జల సంధిని మూసి వేయడంతో భయాందోళనలకు గురైన ప్రజలు లక్షల సంఖ్యలో ఎల్పీజీ బుకింగ్లు చేశారని తెలిపింది. మార్చి 13న ఒక్కరోజే అత్యధికంగా 87.7 లక్షల బుకింగ్లు వచ్చాయని, క్రమంగా తగ్గి బుధవారం నాటికి 56–57 లక్షలకు చేరుకున్నాయని వివరించింది. 'ఆందోళనతో చేసే బుకింగ్‌లు తగ్గుతున్నాయి. గృహ అవసరాల ఎల్పీజీకి కేంద్రం ప్రాధాన్యమిస్తూనే ఉంటుంది. ఎల్పీజీ పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నప్పటికీ.. ఎక్కడా సరఫరా నిలిచిపోలేదు' అని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. గత రెండు వారాల్లో ఎల్పీజీ ఉత్పత్తి 40శాతానికి పైగా పెరిగిందని, ప్రభుత్వరంగానికి చెందిన 3 చమురు మార్కెటింగ్ కంపెనీలు సాధారణ స్థాయిలో ఎల్పీజీని సరఫరా చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధానికి ముందు దేశంలో సగటున రోజుకు 55 లక్షల సిలిండర్లు బుక్కయ్యేవి. బుధవారం 56 లక్షల మంది బుక్ చేయగా.. 54.91 లక్షల మందికి సిలిండర్లు అందాయని వివరించారు.



## ఎయిరిండియా విమాన ప్రమాదంపై

# మళ్ళీ దర్యాప్తు జరగాలి

## ఫౌండేషన్ ఆఫ్ ఏవియేషన్ సూచన

గత ఏడాది జూన్ 12న ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని ప్రయాణికులు సహా మొత్తం 260. మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై విమాన ప్రమాద దర్యాప్తు విభాగం దర్యాప్తు చేస్తోంది. కాగా ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న ఏఏఐబీ, జాతీయ రవాణా భద్రతా బోర్డులపై అమెరికాకు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఏవియేషన్ సేఫ్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ విమానంలో గత 11 ఏళ్లుగా పలు సాంకేతిక సమస్యలు ఉన్నట్లు వెల్లడించింది. విమానంలో తీవ్రమైన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సమస్యలు, పవర్ కంట్రోల్ యూనిట్, ఫ్లైట్ మేనేజ్మెంట్ కంప్యూటర్లో వైఫల్యాలను గుర్తించినట్లు పేర్కొంది. విమానంలో లోపాలకు సంబంధించి బహిర్గతం కాని పలు పత్రాలను తాము సేకరించామని.. వాటిని క్షుణ్ణంగా పరిశీలించాకే ఈ విషయాన్ని వెల్లడించామని ఎఫ్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎడ్ పియర్సన్ పేర్కొన్నారు. ఆయా పత్రాలను భారత్లో లోని జాతీయ రవాణా భద్రతా బోర్డు, విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరోకు పంపినప్పటికీ వాటి నుంచి తమకు ఎలాంటి స్పందన రాలేదన్నారు. తాము సేకరించిన వివరాలను ఏఏఐబీ పరిగణలోకి తీసుకుందా, లేదా అనే విషయం తెలుసుకోవడానికి వారికి లేఖ రాసినా ఎటువంటి జవాబు లేదని తెలిపారు. ప్రమాదంపై మరోసారి క్షుణ్ణంగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఎఫ్ఎస్ చేసిన ఆరోపణలపై విమాన ప్రమాద దర్యాప్తు విభాగం స్పందించాల్సి ఉంది.

# ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి కాదు : సుప్రీంకు వెల్లడించిన కేంద్రం

శ్రామికుల ప్రయోజనాల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి కాదని కేంద్రం సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి తెలిపింది. 1947 పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టంలోని 'పరిశ్రమ' అనే పదానికి నిర్వచనం అంశంపై 9 మంది జడ్జీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ముందు వరుసగా మూడో రోజు కూడా విచారణ కొనసాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వాదనలు వినిపించారు. 'వివాదంలోని అంశంపై ప్రభుత్వాన్ని సంప్రదించాను. ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి కాదు. శ్రామికుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. మనం ప్రపంచీకరణ చెందిన ఆర్థిక వ్యవస్థ దిశగా పయనిస్తున్నాం. అదనపు సొలిసిటర్ జనరల్ కె. ఎం.నటరాజ్, సీనియర్ న్యాయవాదులు శేఖర్ నఫాదే, ఇందిరా జైసింగ్, సంజయ్ హెగ్డే తదితరులు కూడా వాదనలు వినిపించారు. విచారణ పూర్తి చేసిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.




# హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయమేది!

## అధ్యయనంలో తలమునకలైన సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాలు

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడటంతో సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాలు తమ చమురు, సహజవాయువుల ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలపై తీవ్రంగా అధ్యయనం చేస్తున్నాయి. అందులో ఎర్ర సముద్ర మార్గం కూడా ఉంది. అయితే ఇదిహర్మూజ్‌కు ప్రత్యామ్నాయం కాదంటున్నారు నిపుణులు. హర్మూజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 నుంచి 21 మిలియన్ బ్యారెళ్ల చమురు అంతర్జాతీయ మార్కెట్లకు అందుతోంది. యుద్ధం కారణంగా అందులో చాలా భాగం ఆగిపోయింది. ఒక్క చమురే కాదు.. ప్రస్తుత దాడుల కారణంగా ప్రపంచానికి ఈ ప్రాంతం నుంచి సరఫరా అయ్యే ఐదో వంతు సహజవాయువు రవాణా కూడా నిలిచిపోయింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గల్ఫ్ లోని కొన్ని దేశాలు ఎర్ర సముద్రం వైపు చూస్తున్నాయి. సౌదీ అరేబియా తన దేశం గుండా వెళ్లే 'ఈస్ట్–వెస్ట్ పైప్లైన్ ద్వారా చమురును పర్షియన్ గల్ఫ్ నుంచి ఎర్ర సముద్రం తీరానికి తరలిస్తోంది. అయితే ఈ పైపులైన్ సామర్థ్యం రోజుకు 5–7 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే. హర్మూజ్ ద్వారా వెళ్లే చమురులో ఇది కేవలం మూడో వంతు, మిగిలిన చమురును తరలించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అంతగా లేవు. యూఏఈ, 'హబ్షాన్–ఫుకైరా పైప్లైన్' ద్వారా హర్మూజ్ జలసంధిని తాకకుండా. నేరుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్కు చమురును పంపుతోంది. ఫుకైరాకు చేరుకున్న చమురును హిందూ మహా సముద్రం ద్వారా భారత్, చైనా, జపాన్‌కు పంపించొచ్చు. ఈ పైప్లైన్ సామర్థ్యం కూడా 15 నుంచి 1.8 మిలియన్ల బ్యారెళ్లు మాత్రమే. ఇరాక్ దేశం కూడా ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడటానికి మార్గాలను అన్వేషిస్తోంది. ఎర్ర సముద్రం చేరడానికి ఈ దేశానికి మార్గాలు లేవు. దేశ ఉత్తర ప్రాంతంలోని కర్కుక్, సిహాన్ పైపులైన్‌ను పునరుద్ధరించి తుర్కియేకు చమురును పంపాలని ఇరాక్ భావిస్తోంది. అయితే దీని ద్వారా తరలివెళ్లేది కూడా చాలా తక్కువే. పైప్లైన్లు, గల్ఫ్ దేశాలైన కువైట్, ఖతార్, ఇరాక్ (దక్షిణ ప్రాంతం) తమ చమురును ఎగుమతి చేయడానికి పూర్తిగా హర్మూజ్ జలసంధిపైనే ఆధారపడి ఉన్నాయి. ఎర్ర సముద్రానికి అనుసంధానించే పైప్‌లైన్లు ఈ దేశాలకు లేవు. హర్మూజ్ జలసంధి ప్రస్తుతం తీవ్ర దాడులతో సతమతమవుతోంది. ఎర్ర సముద్రం పరిస్థితి కూడా దాదాపు అంతే. ప్రస్తుతం దాడులు జరగకపోయినా గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో జరిగిన దాడులు ప్రపంచ చమురు వాణిజ్యాన్ని అతలాకుతలం చేశాయి. గాజాలో పాలస్తీనియన్లకు మద్దతుగా ఎర్ర సముద్రంలో పయనించే వాణిజ్య నౌకలపై యెమెన్‌లోని హూతీలు దాడులు చేశారు. హూతీ తిరుగుబాటుదారులు ఇరాన్‌కు గట్టి మద్దతుదారులు. ప్రస్తుత పరిస్థితుల్లో వారు వ్యూహాత్మకంగా మౌనంగా ఉన్నారు. హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా ఎర్ర సముద్రాన్ని వినియోగించేందుకు గల్ఫ్ దేశాలు ప్రయత్నిస్తే.. హూతీలు ప్రస్తుత మౌనం వీడి ఇరానుకు మద్దతుగా రంగంలోకి దిగే అవకాశాలను కొట్టి పారేయలేం. అదే జరిగితే ఎర్ర సముద్రంలోనూ చమురు మంటలు ఎగసిపడే అవకాశం ఉంది. అది ప్రస్తుత సంక్షోభాన్ని మరింత తీవ్రస్థాయికి తీసుకెళ్తుందంటున్నారు.

# ఇలాగైతే.. చమురుకు చిల్లే

## చమురు, గ్యాస్ క్షేత్రాలనే టార్గెట్ చేసుకుంటున్న వైనం



పశ్చిమాసియా ఘర్షణల్లో ఇందన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హర్మూజ్ జలసంధిలో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే, చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్లకు పెరగొచ్చని సౌదీ అరేబియా అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజాగా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది. ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడుతూ.. "ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసాధ్యమేమీ కాకపోవచ్చు" అని పేర్కొన్నారు. హర్మూజ్ ఎఫెక్ట్ గల్ఫ్ దేశాలు కొత్త మార్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే.

ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సముద్రం మీదుగా చమురు ఎగుమతులను పెంచింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్ కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్లపైనా దాడులు కొనసాగితే సంక్షోభం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఖతార్‌లోవున్న ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్స్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్లోని గ్లోబల్ ఎనర్జీ పాలసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. "నష్ట ప్రభావం ఏస్థాయిలో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్‌జీ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు" అని పేర్కొన్నారు.

### కువైట్‌లో కీలక రిఫైనరీపై క్షిపణి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు వ్యవస్థలే లక్ష్యంగా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రంపై, సౌదీ అరేబియాకు చెందిన అరామ్‌కోపై దాడులు చేయగా.. తాజాగా కువైట్‌లో కీలకమైన మినా అల్– అహ్మదీ ఆయిల్ రిఫైనరీపై డ్రోన్ దాడికి పాల్పడింది. కువైట్‌లో శుక్రవారం రంజాన్ పండుగ జరుపుకుంటున్న తరుణంలోనే దాడి జరగడం గమనార్హం. పశ్చిమాసియాలో అతి పెద్ద రిఫైనరీల్లో ఈ మినా అల్–అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం ఇంకా తెలియరాలేదు. రోజుకి దాదాపు 7,30,000 బ్యారెళ్ల చమురు శుద్ధి చేయగల ఈ రిఫైనరీపై గురువారం కూడా ఇరాన్ దాడి చేసింది.

### దుబాయ్ లో భారీ పేలుళ్లు..

దుబాయ్ నగరంపైకి ఇరాన్ డ్రోన్లు దూసుకురాగా, వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకొన్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. ఇక, తమపై దూసుకొచ్చిన ఓ క్షిపణిని అడ్డుకొన్నట్టు బహ్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ క్రమంలో దాని శకలాలు ఓ గిడ్డంగిపై పడటంతో మంటలు చెలరేగాయని పేర్కొంది.

# బ్రిటన్ వీసాలపై భారీ వడ్డన

## 8నుంచి అమల్లోకి రానున్న పెంచిన ఛార్జీలు




పర్యాటకులతోపాటు ఉన్నత చదువుల కోసం బ్రిటన్‌కు వెళ్లే విద్యార్థులపైనా ఇకపై మరింత ఆర్థిక భారం పడనుంది. స్టూడెంట్, విజిటర్ సహా అన్ని కేటగిరీల వీసా ఫీజులను పెంచుతున్నట్టు బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది. వీసా, సెటిల్మెంట్, స్పాన్సర్ లైసెన్స్ ఫీజుల కొత్త ఛార్జీలు ఏప్రిల్ 8నుంచి అమల్లోకి రానున్నాయి. ఈమేరకు హోమ్ ఆఫీస్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తుల రుసుములు సుమారు ఆరునుంచి ఏడు శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కొత్త విధానం ప్రకారం.. మూడేళ్ల స్కిల్డ్ వర్కర్ (కార్మిక) వీసా దరఖాస్తు రుసుము 769 పౌండ్ల నుంచి 819 (రూ. 1,02,470) పౌండ్లకు పెరగనుంది. మూడేళ్లకు పైగా ఉండే దరఖాస్తుల రుసుము 1519 నుంచి 1618 (రూ. 2,02,437) పౌండ్లకు పెరగనుంది. విద్యార్థి వీసాలపైనా ఈ పెరుగుదల ప్రభావం కనిపించనుంది. విద్యార్థి వీసా రుసుములు 524 పౌండ్లనుంచి 558 (రూ. 69,814) పౌండ్లకు పెరగనున్నాయి. ఆరు నెలల విజిటర్ వీసా ఛార్జీ 127 పౌండ్లనుంచి 135 (రూ. 16,890) పౌండ్లకు పెరుగుతుంది. స్పాన్సర్ లైసెన్స్, ఈటీఏ ఛార్జీలు సవరించినట్లు బ్రిటన్ వెల్లడించింది.

# అసమ్మతివాదులకు బహిరంగ ఉరి

## - ఇరాన్‌లో అమలవుతోన్న అంతర్గత అణచివేత ప్రక్రియ

ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్‌తో పోరాడుతోన్న ఇరాన్.. మరోవైపు అంతర్గత అసమ్మతిని కఠినంగా అణచివేస్తున్నట్టు కనిపిస్తోంది. కొన్నినెలల క్రితం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలతో సంబంధం ఉన్న ముగ్గురికి మరణశిక్ష అమలు చేసింది. కోమ్ నగరంలో ప్రజలందరి మధ్య బహిరంగా ఉరితీసింది. వారిలో ఒక రెజ్లర్ కూడా ఉన్నారని స్థానిక మీడియా, మానవ హక్కుల సంఘాలు వెల్లడించాయి. డిసెంబరు 2025లో మొదలైన నిరసనలు కొంతకాలంపాటు కొనసాగాయి. ఆ సమయంలో ఇద్దరు పోలీసుల హత్య ఘటనలో సాలేహ్ మహమ్మద్ (19ఏళ్ల రెజ్లర్). సయీద్ దావోది, మెహ్ది ఘాసెమి ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఆ నిరసనల్లో భాగమైన వారిని ఉరితీయడం ఇదే తొలిసారని తెలుస్తోంది. ఇలా మరికొన్ని మరణశిక్షలు అమలు కావొచ్చని ఇరాన్ హ్యూమన్ రైట్స్ సంస్థ (×ఎ=చీ+ూ) ఆందోళన వ్యక్తంచేసింది. తాజా ఘటనలో విచారణ పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. రాజకీయ అసమ్మతిని అణచివేసేందుకు భయాన్ని సృష్టించే ఉద్దేశంతో ఈ ఉరిశిక్షలు అమలు చేశారని పేర్కొంది. వీటిని అడ్డుకునేందుకు అంతర్జాతీయ సమాజం తక్షణమే స్పందించాలని కోరింది.

# ఎరువుల ఎగుమతులపై డ్రాగన్ ఆంక్షలు

## పశ్చిమాసియా ఉద్రిక్తతలను కారణంగా చూపుతున్న చైనా



ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నా యి. మరోవైపు ప్రపంచంలోని అతి పెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒక టిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావంవల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశముందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్యనుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన,ఆహార నిల్వలు పరిరక్షించుకోవ డానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షానాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్టు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్‌నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుం టున్నాయి. చైనానుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపు ణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్ సరఫరా లేకపోవ డంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ప్లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.

# దూసుకొచ్చిన క్షిపణి!

## - లైవ్ రిపోర్టింగ్‌లో జర్నలిస్టుకు ప్రమాదం
## - కెమెరామెన్ సహా తృటిలో తప్పించుకున్న వైనం




ఇజ్రాయెల్ క్షిపణి దాడి నుంచి ఓ జర్నలిస్టు తృటిలో తప్పించుకున్నారు. టెల్అవీవ్ దాడుల్లో ఇప్పటికే ధ్వంసమైన లెబనాన్‌లోని ఓ ప్రాంతంనుంచి ఆ జర్నలిస్టు లైవ్ రిపోర్టింగ్ చేస్తుండగా.. ఒక్కసారిగా క్షిపణి దూసుకొచ్చింది. గురువారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన భయానక దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. రష్యా మీడియాకు చెందిన జర్నలిస్ట్ స్టీవ్ స్వీనీ దక్షిణ లెబనాన్‌లోని ఓ ప్రాంతం నుంచి లైవ్ రిపోర్టింగ్ చేస్తున్నారు. ఆయన ఉన్న ప్రదేశానికి చాలా దగ్గరగా ఓ క్షిపణి దూసుకొచ్చింది. అది రావడాన్ని గమనించిన స్వీనీ.. వెంటనే అక్కడినుంచి పరుగులు తీశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు వీడియోలో రికార్డయ్యాయి. దాడి నేపథ్యంలో పెద్దఎత్తున మంటలు చెలరేగగా.. ఆ ప్రాంతమంతా ధ్వంసమైనట్టు వీడియోలో కన్పిస్తోంది. ఈ ఘటనలో స్వీనీతో పాటు కెమెరామెన్ కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుస్తోంది.

# ఎఫ్-35ని కూల్చేశామిలా?

## వీడియో క్లిప్ విడుదల చేసిన ఇరాన్



ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా కీలక యుద్ధ విమానాలను కోల్పోతోంది. తాజాగా ఎఫ్–35 యుద్ధ విమానాన్ని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోవడంతో.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరంలో అత్యవసరంగా దిగాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇరాన్ ప్రకటన విడుదల చేసింది. "మా గగనతల రక్షణ వ్యవస్థ అర్ధరాత్రి దాటిన తర్వాత యూఎస్ సైన్యానికి చెందిన ఎఫ్–35 యుద్ధ విమానాన్ని దెబ్బతీసింది. అది ఏస్థాయిలో దెబ్బతిన్నదనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం. అది పూర్తిగా ధ్వంసం కావడానికే ఎక్కువ అవకాశాలున్నాయి" అని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వెల్లడించింది. అలాగే గాలిలో విమానాన్ని ఒక క్షిపణి ఢీకొడుతున్నట్టుగా ఉన్న వీడియోను రిలీజ్ చేసింది. మరోవైపు ఇదే ఘటనపై యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ స్పందించారు. ఇరాన్ యుద్ధంలో భాగమైన ఫైటర్ జెట్ ఒకటి అత్యవసరంగా ల్యాండ్ అయిందని చెప్పారు. అది సురక్షితంగా దిగిందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. ఎఫ్–35 క్షిపణుల వంటివి తాకి ఇలా ఎమర్జెన్సీ ల్యాండ్ అవడం ఇదే తొలిసారి. ఈ ఫైటర్ జెట్ విలువ వందల కోట్లలోనే ఉంటుంది. దీని కనీస విలువ రూ. 82.5 మిలియన్ డాలర్లు (రూ. 769 కోట్లకు పైగానే)గా ఉంది.

# ఆకట్టుకుంటున్న హ్యాపీ రాజ్

90వ దశకంలో కుర్రకారును ఉర్రూతలూగించిన లవర్ బాయ్ అబ్బాస్ మళ్లీ కెమెరా ముందుకొచ్చాడు. సుమారు 11 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెండి తెరపై కనిపించబోతున్నాడు. జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తున్న 'హ్యాపీ రాజ్' చిత్రంతో ఆయన తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర తెలుగు ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది.

ఈ సినిమాలో అబ్బాస్ పాత్ర చాలా కీలకంగా ఉండబోతోంది. హీరో యిన్‌గా తెలుగు నటి గౌరీప్రియ నటిస్తుం డగా.. ఆమె తండ్రిగా, అమెరికాలో నివసించే 'రాజీవ్' అనే ఎన్నారై పాత్రలో అబ్బాస్ కనిపించబోతున్నాడు. ట్రైలర్‌లో ఆయన లుక్ చూస్తుంటే, ఒకప్పటి 'మిన్నలే' సినిమాలోని అబ్బాస్‌ను గుర్తుకు తెచ్చేలా స్టైలిష్‌గా ఉండటం విశేషం. రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఇదొక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మరియు రొమాంటిక్ కామెడీగా రాబోతుంది. పెళ్లి పీటల వరకు వెళ్లాలనుకునే ఒక జంటకు, వారి కుటుంబాల మధ్య ఎదురయ్యే సరదా సంఘటనలు, ఎమోషన్స్‌తో ఈ సినిమా రూపొందింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేస్తోంది.




# గువ్వలచెరువు ఘాట్‌తో.. కిరణ్ అబ్బవరం



వరుస విజయాలతో జోరుమీదున్న హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఎంట్రీకి రెడీ అయ్యాడు. ముంబై వేదికగా జరిగిన 'ప్రైమ్ వీడియో ప్రజెంట్స్ 2026' గ్రాండ్ ఈవెంట్‌లో ఆయన నటిస్తున్న తొలి వెబ్ సిరీస్ 'గువ్వల చెరువు ఘాట్' నుంచి ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో అధికారికంగా విడుదల చేసింది. రాయలసీమ నేపథ్యంలో ప్రసిద్ధ 'గువ్వల చెరువు ఘాట్' ప్రాంతం ఆధారంగా ఒక ఇంటెన్స్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా సిరీస్ తెరకెక్కుతోంది. 'డియర్ కామ్రేడ్' చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న భరత్ కమ్మ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తుండగా, విడుదలైన గ్లింప్స్‌లో కిరణ్ అబ్బవరం మాస్ అండ్ రగ్గడ్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచారు. ఇందులో కిరణ్‌తోపాటు 'మసూద' ఫేమ్ తిరువీర్, సీనియర్ నటుడు సిద్ధిక్ మరియు సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల 'క' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న కిరణ్ అబ్బవరం, అదే ఊపుతో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా ద్వారా 2026లో ఓటీటీ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. భరత్ కమ్మ మార్క్ మేకింగ్, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సిరీస్‌పై అంచనాలను భారీగా పెంచుతున్నాయి.

# స్పైడర్ మ్యాన్.. ఫుల్ వైబ్



హాలీవుడ్ సినిమాల్లో ప్రపంచవ్యాప్తంగా మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సూపర్ హీరో ఫ్రాంచైజ్ చిత్రాల్లో స్పైడర్ మ్యాన్ ఒకటి. మార్వెల్, సోనీ సంస్థ నుంచి ఇప్పుడు రాబోతున్న సరికొత్త చిత్రమే స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే. ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా తాలూకా ట్రైలర్ మొన్న సాయంత్రం విడుదలైంది. మరి ఈ ట్రైలర్ ఫైనల్‌గా కనీవినీ ఎరుగని రేంజ్ రెస్పాన్స్‌ని అందుకున్నట్టు తెలుస్తోంది. వరల్డ్ వైడ్ అన్ని ప్లాట్ ఫామ్‌లలో కలిపి ఏకంగా ఈ ట్రైలర్‌కి 718 మిలియన్ వ్యూస్ వచ్చాయట. ఇది ప్రపంచ సినిమా దగ్గరే ఓ సినిమాకి 24 గంటల్లో నెవర్ బిఫోర్ రెస్పాన్స్ అని హాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, టిక్‌టాక్.. ఇలా అన్ని రకాల సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో రెస్పాన్స్ కలిసి ఈ రేంజ్ వచ్చిందట. ఇక ఈ సినిమా విడుదలకి ముందే ఈ రేంజ్‌లో హైప్ ఉంటే.. రానున్న జూలైలో మేనియా ఎలా ఉంటుందో చూడాలి.

# మళ్లీ.. మణిరత్నం, రెహమాన్ కాంబో



ప్రముఖ దర్శకుడు మణిరత్నం కొత్త సినిమాకు సంగీత దర్శకుడి విషయంలో కోలీవుడ్‌లో ఇటీవల చర్చ సాగింది. రొటీన్‌కు భిన్నంగా ఈసారి తన చిత్రం కోసం వర్ధమాన సంగీత దర్శకుడిని ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. నిర్మాణసంస్థ లైకా ప్రొడక్షన్స్ ఇచ్చిన అప్‌డేట్‌తో ఈ రూమర్లకు చెక్ పడినట్టయ్యింది. తమ సినిమా ఆడియో రైట్స్ సోనీ మ్యూజిక్ సొంతం చేసుకొందని తెలియజేస్తూ ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పేరుంది. మరోసారి ఈ హిట్ కాంబో రిపీట్ కానుండటంతో అభిమానులు సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇంకా పేరు ఖరారు కాని ఈ సినిమాలో విజయ్ సేతుపతి, సాయి పల్లవి హీరో హీరోయిన్లు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. మణిరత్నం తెరకెక్కించిన 'రోజా' సినిమాతోనే రెహమాన్ సంగీత దర్శకుడిగా సినీ ప్రయాణం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. తొలి చిత్రంతోనే ఈ కాంబోకు విశేష క్రేజ్ దక్కింది. మణిరత్నం తెరకెక్కించిన 'బొంబాయి', 'సఖి', 'యువ', 'విలన్', 'పొన్నియిన్ సెల్వన్' తదితర చిత్రాలకు రెహమాన్ స్వరాలు సమకూర్చారు. సేతుపతి విషయానికొస్తే.. మణిరత్నం గతంలో రూపొందించిన 'నవాబ్' సినిమాలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# 'వెయ్యికోట్లు అతనివల్లే'

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్రపోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. "ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు..రణ్వీర్ మైక్ తీసుకొని 'ఒక వేళ ఈ మూవీ రూ.1000కోట్లు వసూలు చేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏంకావాలి?" అని పేర్కొ న్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా, నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదర గొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్-2'లో ఈపాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. మరి, ఇంతకీ 'ధురంధర్-2' తొలిరోజు కలెక్షన్ల మాటేంటంటే..?



సినీప్రియుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని 'ధురంధర్-2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాల సమాచారం.నెట్‌పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40 కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్-2' రికార్డులు నెలకొల్పింది.

# కళాకారులను గౌరవించే రాష్ట్రాలు సుభిక్షం

ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ వేడుకలో చిరంజీవి కీలక వ్యాఖ్యలు చేశారు. కళాకారులను గౌరవించే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ ఫిలిం అవార్డ్స్ వేడుక మార్చ్ 19న ఉగాది సందర్భంగా హైటెక్స్‌లో ఘనంగా జరిగింది. 2025 సంవత్సరానికిగాను ప్రకటించిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, రాజకీయ ప్రముఖులు, అనేక మంది సెలబ్రిటీలు భారీగా హాజరయ్యారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవికు ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా చిరంజీవి ఈ గౌరవాన్ని అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం చిరంజీవి తన ప్రసంగంలో పలువురు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కళాకారులు ఎక్కడ గౌరవించబడతారో ఆ రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందనే నానుడి ఉంది. ఆ భావాన్ని అర్థం చేసుకుని ఆగిపోయిన అవార్డులకు పునర్జీవం పోసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌కు ధన్యవాదాలు అన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రంపైనా చిరు కొన్ని కామెంట్స్ చేశారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఒకటి సినిమాల పట్ల,కళాకారులపట్ల ప్రోత్సాహం విషయంలో కొంత వెనుకంజలో ఉందనిపిస్తోంది. కాబట్టి సినిమాలకు దగ్గరగాఉండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దీన్ని ప్రేరణగా తీసుకుని మరింత ప్రోత్సాహమివ్వాలి. ఆ ప్రోత్సాహంవల్ల ప్రభుత్వానికి కూడా మంచి రెవెన్యూ వస్తుందని విన్నవించారు. చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారితీశాయి. సినీ రంగానికి ప్రభుత్వంనుంచి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో మరోసారి ఆయన గుర్తుచేసినట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వేడుకతో గద్దర్ ఫిలిం అవార్డ్స్ మళ్లీ వైభవంగా పునఃప్రారంభమవడం సినీ పరిశ్రమలో ఆనందాన్ని కలిగిస్తోంది.

